జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 16 సంచిక 128 విశాఖపట్నం ఆదివారం 31 డిసెంబరు 2023 8 పేజీలు వెల : 5.00




# ఏపీలో మరో సంచలనం

## స్నేహ గ్రూప్ అధినేత డాక్టర్ కటికల శివ భాగ్య రావు కొత్త రాజకీయ పార్టీ....

## 9 ప్రగతి వరాలు 12 గ్యారంటీలతో మేనిఫెస్టో..

## అవినీతి రహిత రాష్ట్ర మే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో సంచలనం స్నేహ గ్రూప్ అధినేత మాజీ ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ కటికల శివ భాగ్య రావు కొత్త పార్టీని పెడుతున్నట్లు ప్రకటించారు "ఆల్ తెలుగు ప్రజా పార్టీ" పేరుతో పార్టీని శనివారం హ్యాపీ రిసార్ట్స్ లో ఆంధ్రప్రదేశ్ నలుమూల నుంచి భారీగా తరలివచ్చిన పార్టీ క్యాడర్స్ హర్షద్వానాల మధ్య పార్టీ మేనిఫెస్టో ను ఆవిష్కరించారు.







- అట్టహాసంగా ప్రారంభమైన ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆవిర్భావ సభ
- పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగం లో జవాబు దారీ తనం
- కక్షా రాజకీయాలు అంతం, సంక్షేమం, అభివృద్ధితో పాలన
- అందిరికీ ఉచితం విద్య, వైద్యం. నిరుపేద రైతుకు 3ఎకరాల భూమి
- నైపుణ్య శిక్షణ ఇచ్చి " మేడ్ ఇన్ ఆంధ్ర" కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం
- ఆర్థిక సమానత్వం కోసం పేదల కార్పొరేషన్ ఏర్పాటు
- పార్టీ ఆవిర్భావ సభ రోజే పెద్ద ఎత్తున చేరికలు...
- పార్టీకి మద్దత్తు ప్రకటించిన 94 కులాల రాష్ట్రసంఘాలు...



ప్రజాపాలన బ్యూరో , డిసెంబర్30 , విజయవాడ. :ఆంధ్రప్రదేశ్ ను అవినీతి రహిత రాష్ట్రంగా దేశంలో నిలబెట్టడం కోసం, ప్రజాపాలన, సుపరిపాలన అందించడం కోసం ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఉధ్భవించిందని,విద్య, వైద్యం, న్యాయం ప్రజలకు ఉచితంగా అందించే లక్ష్యంగా పార్టీ ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటికల శివభాగ్య రావు అన్నారు. శనివారం మంగళగిరి ,ఈ ఆవిర్భావ సభలోప్రముఖ సామాజిక వేత్తలు కలిదిండి విశ్వనాధ రాజు,ద్రవిడ దేశం పార్టీ అధినేత వి.కృష్ణారావుయాదవ్, స్నేహ క్లబ్ గవర్నర్ కె వి లు, కార్యక్రమ చైర్మన్ కందుల చందు యాదవ్, బి. రాజేశ్వరరావు, నమ్మి అప్పారావు యాదవ్ , క్రమశిక్షణ చైర్మన్ దాసరి కేశవులు , ఏపీ వైస్ ప్రెసిడెంట్ కటికల రవికుమార్ , ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ కరిముల్లా , ముఖ్య అతిధులుగా పాల్గొనగా పార్టీ ఆవిర్భావ ప్రకటన ముందు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలుగు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోందన్న ఆయన తమ పార్టీ అధికారంలోకి వస్తే సామాన్యుడికి భద్రత కల్పిస్తూ , స్వేచ్ఛ రాజకీయాలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నేడు రాష్ట్రంలో ఒకరిపై మరొకరు కక్ష్య పెంచుకుని రాజ్యాంగ వ్యవస్థ లను నిర్వీర్యం చేస్తున్నారని తమ పార్టీ ఇలాంటి చర్యలకు వ్యతిరేకమని అన్నారు. కక్షా రాజకీయాలు అంతం చేసి , సంక్షేమం, అభివృద్ధి తో ఆధునిక ప్రజాస్వామ్యం నిర్మాణం కోసం ఆల్ తెలుగు ప్రజాపార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు. పేదలు,మద్య తరగతి ప్రజలు తమ సంపాదనలో మూడవ వంతు ఆరోగ్యం , ఆసుపత్రులకు ఖర్చు చేస్తున్నారని వీరిని ఆదుకోవడం కోసం అందిరికీ ఉచిత విద్య, వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. చిన్న చిన్న వ్యాధులకు ప్రాథమిక వైద్యశాల, శస్త్రచికిత్సలకు జిల్లా ప్రధాన వైద్యశాలలను దాటి వెళ్ళవలసిన అవసరం లేకుండా అన్ని సదుపాయాలను పెంచడం, ప్రతి జిల్లా కేంద్రంలోను నిమ్స్ వంటి వైద్యశాలలను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామన్నారు. అదేవిధంగా యువత కు నైపుణ్యం శిక్షణ ఇచ్చి " మేడ్ ఇన్ ఆంధ్ర" గా కుటీర పరిశ్రమల ప్రోత్సాహించడం వలన నిరుద్యోగం తగ్గి ప్రతి కుటుంబం లో ఆర్థిక స్వేచ్ఛ ఉ ంటుందని పేర్కొన్నారు. ఆర్థిక సమానత్వం కోసం పేదల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

(మిగతా 2లో..)

### ఆల్ తెలుగు ప్రజాపార్టీ లో చేరిన ప్రముఖ సామాజిక వేత్త కలిదిండి విశ్వనాథ్ రాజు...

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఏర్పాటైన ఆల్ తెలుగు ప్రజాపార్టీ విధి విధానాలు నచ్చి, మెచ్చి ఆ పార్టీలో చేరుతున్నట్లు ప్రముఖ సామాజిక వేత్త కలిదిండి విశ్వనాథ్ రాజు తెలిపారు. పార్టీ ఆవిర్భావ సభలో పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు,విశ్వనాథ్ రాజును పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ శివ భాగ్యారావు అందరి సంక్షేమం కోసం తపిస్తారని, ఆయన ఆధ్వర్యంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్న భావనతోనే పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. విద్యావంతులైన వారు ఆల్ తెలుగు ప్రజాపార్టీలో చేరి పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న శివ భాగ్యారావు వెంట నడవాలని పిలుపునిచ్చారు.






## సీఎం జగన్ మార్క్ వ్యూహం..

**పలువురు ఎమ్మెల్యేలకు తాడేపల్లి రావాలని పిలుపు..**

ఏపీలో అసెంబ్లీ ఎన్నికల సమరానికి రెడీ అవుతున్న అధికార వైసీపీ.. వై నాట్ 175 టార్గెట్‌గా పక్కా వ్యూహంతో ముందుకెళ్తోంది. ముందుగా వైసీపీ ఇన్‌చార్జ్‌ల మార్పుపై ఫోకస్ పెట్టిన వైసీపీ అధినేత సీఎం జగన్.. జిల్లాల వారీగా కసరత్తు కంప్లీట్ చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకాస్త టైమ్ ఉన్నప్పటికీ.. ఇదే దూకుడుతో ముందుకెళ్లాలని వ్యూహాలను రచిస్తున్నారు. ఇప్పటికే 11 మంది ఇన్‌చార్జ్‌లను మార్చిన పార్టీ అధినేత.. మరో 50, 60 స్థానాల్లోనూ మార్చాలని భావిస్తోంది.


(మిగతా 2లో..)



## జనవరి 1న నింగిలోకి పిఎస్ఎల్వి సి-58

సూళ్లూరుపేట : అంతరిక్ష పరిశోధనలో అగ్రరాజ్యాలకు దీటుగా దూసుకుపోతున్న ఇస్రో 2024 జనవరి 1న మరో కీలక ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమయింది. శ్రీహరికోటలోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి పిఎస్ఎల్వి–సి 58 రాకెట్ ప్రయోగిస్తున్నారు. దీని ద్వారా 480 కిలోల బరువు ఉన్న ఎక్స్‌పో శాట్‌ను, కేరళ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించిన ఒక కేజీ బరువున్న వీఐవై శాటును కూడా కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. గత ఏడాది వరసగా ఎనిమిది రాకెట్ల ప్రయోగాలు శ్రీహరికోట నుంచి శాస్త్రవేత్తలు విజయవంతంగా చేపట్టారు. 2024 కూడా సక్సెస్‌తో ఈ రాకెట్‌ను గురి తప్పకుండా విడిచి పెట్టాలని ఆశిస్తున్నారు.

(మిగతా 3లో..)



# ఏపీలో మరో సంచలనం

















(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయ పార్టీలను పారదర్శకంగా, జవాబుదారీ తనంతో ఉండేలా సంస్కరించడం. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం. అన్ని జిల్లాల్లో స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ముఖ్య లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతి చిన్న పనికి రాష్ట్ర రాజధానికి వెళ్ళవలసిన అవసరం లేకుండా, మండల స్థాయిలోనే పని నెరవేర్చే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సేవ చేసే వారికి రాజకీయాల్లో మద్దతు ఇవ్వటం. బూతులు లేని రాజకీయ వ్యవస్థకే మద్దతు ఇస్తామన్నారు.

**ఆల్ తెలుగు ప్రజా పార్టీ మేనిఫెస్టో లోని ముఖ్యాంశాలు.**

**వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం భూమిలేని నిరుపేద కౌలు రైతులను గుర్తించి సాగు మూడెకరాల సాగు భూమి అందించడం.**

**వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై రైతులకు అందించడంతోపాటు, ఆర్థిక భారాన్ని తప్పించడం కోసం రైతుకు ఎరువులు ఉచితంగా పంపిణీ .**

**వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయడం కోసం కమతాలను, పౌల్ట్రీ పరిశ్రమలను ప్రోత్సహించడం.**

**వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం కోసం, రైతు గిట్టుబాటు ధర పొందడం కోసం కృషి చేయడం.**

**పరిశ్రమలు**

కులవృత్తులను ప్రోత్సహించడం, కుటీర పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వడం, యువతకు నైపుణ్య శిక్షణ అందించి మేడిన్ ఆంధ్ర కుటీర పరిశ్రమలకు రాయితీలు ఇవ్వడం, మరి కమ్మరి కంసాలి తదితర వృత్తి కులాలకు వారి అభివృద్ధి కోసం పది లక్షల రూపాయలు పావల వడ్డీకే రుణాలు ఇవ్వడం.

**సంక్షేమం**

ఫ్రీ ఎడ్యుకేషన్ పద్ధతిని బలోపేతం చేయడం నిర్బంధ విద్య అమలుకు కృషి చేయడం, విద్యను ప్రోత్సహిస్తూ విదేశాల్లో విద్యాభ్యాసించడం కోసం పేద విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అందించడం.

**ఆరోగ్యం**

రాష్ట్రంలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది అందుకోసం జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో వైద్య ఆరోగ్యం కోసం కృషి చేయడం. అన్ని రుగ్మతలకు ప్రజలకు ఉచిత వైద్యం అందేలా కృషి చేయడం. వైద్య రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ని సాధించడం.

**గుడిసెలు లేని రాష్ట్రం**

పూరి గుడిసెలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దడం కోసం రాష్ట్రంలో పేదలందరికీ పక్కా ఇల్లు నిర్మించడం ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించడం.

**కులాల వారి జన గణన**

కులాల వారి జన గణనకు తమ పార్టీ కట్టుబడి ఉంటుంది. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కేటాయింపు. సర్దార్ కమిటీ నివేదిక ప్రకారం పదేళ్లుగా పెండింగ్లో ఉన్న ప్రస్తుత పరిస్థితులను బట్టి అధ్యయనం చేసి తదనుగుణంగా సిఫార్సులన్నింటినీ అమలుపరుస్తుంది.

**మత స్వేచ్ఛకు మద్దతు**

ఎస్సీ లకు సంబంధించి మత స్వేచ్ఛను కల్పించే విషయంలో ఉన్న న్యాయపరమైన, సాంకేతిక పరమైన అడ్డంకులు తొలగించి మత స్వేచ్ఛను కల్పించుటకు జరుగుతుందన్నారు. మద్యపానంపై నిషేదాన్ని అంచెలంచెలుగా అమలు చేస్తామని తెలిపారు.

సభలో యాదగిరి మిత్రబృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి...

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, కార్యక్రమ చైర్మన్ కందుల చందు యాదవ్, ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ పరమ శివన్, కార్యక్రమ చైర్మన్ బి.రాజేశ్వర్‌రావు, స్టేట్ వైస్‌ప్రెసిడెంటు కటికల రవి కుమార్, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ జి.ఉమామహేశ్వర రావు, స్నేహ గ్రూప్ హెచ్ఆర్ పద్మాశర్మ, మాస్టర్ కీ టివి ఛానెల్ సిఈవో రాంబాబు నాయుడు స్టేట్ వైస్ ప్రెసిడెంటు ఎస్‌కె.కరీముల్లా స్టేట్ కమిటీ మెంబర్స్ అవుదల పురం బలరాం, మరియు ముండ్లపాటి పిచ్చయ్య, మ్యాక్స్ సిఈవో పున్నారావు, పొన్నూరు స్నేహగ్రూప్ మేనేజర్ ప్రకాష్, లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం జగన్ మార్క్ వ్యూహం..

(మొదటి పేజీ తరువాయి)

అందుకు తగ్గట్టుగానే కసరత్తులు చేస్తున్నారు. అయితే మలి విడత జాబితా ఇవాళో, రేపో ప్రకటించే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ.. సీఎం జగన్ కొత్త సంవత్సరంలో ఈ మార్పులు చేపట్టే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. జనవరి 2వ తేదీన మలి విడత జాబితాను ప్రకటించాలని భావిస్తున్నట్లు సమాచారం. రీజినల్ కోఆర్డినేటర్లు, %మీూా%లతో మరోసారి చర్చించి ఫైనల్‌గా జాబితా రూపొందించాలని సీఎం జగన్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా శనివారం పలువురు రీజినల్ కో ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలను తాడేపల్లి రావాలని జగన్ నుంచి పిలుపుఅందింది. పలు స్థానాల్లో ఇంచార్జీల మార్పులపై సీఎం జగన్ మరోసారి అభిప్రాయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఆయా రీజినల్ కోఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలతో సీఎం జగన్ విడివిడిగా సమావేశం అయి.. సమాచారాన్ని సేకరించనున్నారు. ఆ తర్వాత తుది నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలను ఖరారు చేసిన సీఎం జగన్.. అప్పటినుంచి ఇతర స్థానాలపైనా కసరత్తు చేస్తున్నారు. కొంతమందిని వేరే చోటకు పంపి.. మరికొందరికి సీటు ఇవ్వకుండా కొత్తవారికి ఛాన్స్ ఇస్తున్నారు. తాజాగా.. సుమారు 50, 60 స్థానాలకు సంబంధించి సీఎం జగన్ క్లారిటీకి వచ్చినట్లు వైసీపీ శ్రేణుల్లో చర్చ జరుగుతుండటంతో.. పలువురు అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. మొదటి విడతలో 11 స్థానాల్లో అభ్యర్థులను మార్చిన జగన్.. ఒకట్రెండు జిల్లాలు మినహా.. మిగిలిన అన్ని జిల్లాలకు సంబంధించిన మార్పులు-చేర్పులపై కసరత్తు కంప్లీట్ చేశారంటూ వార్తలొచ్చాయి. అందులోనూ.. 35 స్థానాలపై క్లారిటీ రావడంతో.. ఏ క్షణమైనా రెండో జాబితా విడుదల చేసే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే.. మరోసారి కోఆర్డినేటర్లతో చర్చించి ఫైనల్ నిర్ణయం తీసుకోవాలని పార్టీ అధినేత సీఎం జగన్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులు-చేర్పులపై నేతల అభిప్రాయాలు తీసుకుని ఇన్‌ఛార్జ్‌లను ఖరారు చేయనున్నారు. అభిప్రాయాల సేకరణ అనంతరం ఏ క్షణమైనా వైసీపీ ఇన్‌చార్జుల రెండో లిస్ట్ విడుదలయ్యే అవకాశం ఉందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

## హామీలు అమలులో పూర్తిగా విఫలం

అంతర్వేది, డిసెంబరు 30: మేనిఫెస్టో అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. గుడిమూలలో జరిగిన కార్య కర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ పార్టీ ఎన్ని కల ముందు అమలుచేయలేని సుష్ట వాగ్దానాలుచేసి రాష్ట్ర ప్రజలను మోసంచేసిందన్నారు.

అధికారంలోకి వచ్చాక నవర త్నాలంటూ ప్రజలను తప్పుదోవ పట్టించింద న్నారు. మేనిఫె స్టోలో ఇచ్చిన అంశాలను 80శాతం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో 730హామీలు ఇవ్వగా 109 హామీలు మాత్రమే పాక్షికంగా అమలుచేశారని, ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం 15శాతం మాత్రమే అమలు చేశారన్నారు. అనంతరం గుడి మూలలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని పత్రాలు అందించారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జాల్నా - ముంబై వందే భారత్ ఎక్స్ ప్రెస్ ని జెండా ఊపి ప్రారంభం చేసిన ప్రధాన మంత్రి













అయోధ్య, ప్రజాపాలన ప్రతినిధి: భారత ప్రధాని నరేంద్ర మోదీ, అయోధ్య నుండి రిమోట్ వీడియో లింక్ ద్వారా జాల్నా - ముంబై ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను రైల్వేలు, కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ మరియు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గార్ల సమక్షంలో జెండా ఊపి ప్రారంభించారు.

అదే సమయంలో, జాల్నా రైల్వే స్టేషన్‌లో కూడా కార్యక్రమం జరిగింది. ఇందులో కేంద్ర రైల్వేలు, బొగ్గు మరియు గనుల శాఖ రాష్ట్ర మంత్రి రావుసాహెబ్ దాదారావు పాటిల్ దాన్వే మరియు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్, ఇతర వెనుకబడిన బహుజన సంక్షేమ శాఖ మరియు జాల్నా జిల్లా సంరక్షక మంత్రి అతుల్ సేవ్ బీ మహారాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు అంబదాస్ దాన్వే, గౌరవ ఎమ్మెల్యేలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ మరియు రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సభను ఉద్దేశించి రావుసాహెబ్ పాటిల్ దన్వే మాట్లాడుతూ, ప్రధాని జాల్నా నుండి ముంబైకి మొదటి వందేభారత్ రైలును జెండా ఊపి ప్రారంభించినందున డిసెంబర్ 30వ తేదీ జాల్నా చరిత్రలో ఒక విశిష్టమైన రోజుగా నిలిచిపోతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి సమర్ధవంతమైన నాయకత్వంలో, మహారాష్ట్రలోని మరత్వాడా ప్రాంతం నుండి మొదటి వందేభారత్ రైలు ప్రవేశపెట్టబడిందని ఆయన పేర్కొన్నారు. 2014 నుండి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు గణనీయమైన పురోగతిని సాధించాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మహారాష్ట్రకు 12,000 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించామని, ఇది 2014తో పోల్చితే భారీగా పెరిగిందన్నారు. ఈ సందర్భంగా గౌరవనీయులు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రసంగిస్తూ జాల్నా నుంచి ముంబయికి వందేభారత్ రైలు సేవలు ప్రారంభించినందుకు ఈరోజు ఒక ముఖ్యమైన సందర్భమని పేర్కొన్నారు. మరత్వాడా ప్రాంత ప్రజలకు సెమీ-హై స్పీడ్ రైలును అందించినందుకు ప్రధానమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నాయకత్వంలో దేశవ్యాప్తంగా రైలు అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్రలో రూ. 1.06 లక్షల కోట్లు వ్యయంతో రైల్వే మౌలిక సదుపాయాల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వందేభారత్ రైలు ప్రపంచ స్థాయి సౌకర్యాలను కలిగి యూరోపియన్ దేశాలలోని అధునాతన రైళ్లతో సమానంగా ఉందని పేర్కొన్నారు. జాల్నా- ముంబై ( ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్) వందే భారత్ ఎక్స్ ప్రెస్ మరాత్వాడా ప్రాంతంలోని జాల్నా మరియు ఛత్రపతి శంభాజీ నగర్ (ఔరంగాబాద్) వంటి ముఖ్యమైన నగరాలను రాష్ట్ర రాజధాని అయిన ముంబైతో మాత్రమే కాకుండా మన్మాడ్ , నాసిక్, కళ్యాణ్ , థానే మరియు దాదర్ వంటి రాష్ట్రంలోని ఇతర ముఖ్యమైన నగరాలతో కూడా అనుసంధానం చేస్తున్నది. రైలు ఈ ప్రాంతములోని ప్రయాణీకులకు వేగవంతమైన, అనుకూలమైన, సురక్షితమైన మరియు అత్యంత సౌకర్యవంతమైన ప్రయాణ ఎంపికను అందిస్తుంది. వందే భారత్ ఎక్స్ ప్రెస్ జాల్నా, ఛత్రపతి సంభాజీ నగర్ మరియు ఇతర పట్టణాలు నుండి పగటిపూట ప్రయాణించడానికి అనుకూలమైన రైలు సమయాలు అందించబడ్డాయి. ప్రయాణీకులు మధ్యాహ్న సమయానికి ముంబైకి చేరుకోగలరు మరియు సాయంత్రం / రాత్రి సమయాలలో తిరిగి రాగలరు. జాల్నా - ముంబై వందే భారత్ ఎక్స్ ప్రెస్ రాజూర్ గణేష్ ఆలయం (జాల్నా లో ), అజంతా ఎల్లోరా గుహలు, గ్రిష్ణేశ్వర్ జ్యోతిర్లింగ దేవాలయం ( ఛత్రపతి సమీపంలో సంభాజీ నగర్)బీ షిర్డీ ( మన్మాడ్ దగ్గర )బీ గేట్‌వే ఆఫ్ ఇండియా, సిద్ధి వినాయక దేవాలయం (ముంబైలో) వంటి మొదలైన ముఖ్యమైన యాత్రికుల ప్రదేశాలను సందర్శించడానికి మెరుగైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణ ఎంపికలను అందించడం ద్వారా ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని మెరుగుపరుస్తుంది . జాల్నా నుండి ముంబైకి 434.36 కి.మీల దూరాన్ని కేవలం 6 గంటల 50 నిమిషాలలో చేరుకుంటుంది, ఇది రెండు గమ్యస్థానాల మధ్య నడుస్తున్న ఇతర రైళ్ల కంటే చాలా తక్కువ. జాల్నా ముంబయి వందే భారత్ ఎక్స్ ప్రెస్ వారానికి ఆరు రోజులు (బుధవారం మినహా) రెండు దిశలలో రోజు ప్రయాణంతో నడుస్తుంది. ఈ రైలులో 530 మంది ప్రయాణికుల సామర్థ్యంతో 08 కోచ్‌లు ఉంటాయి.

## తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు స్టడీ మెటిరియల్ అందిచండం అభినందనీయం: మాజీ ఐఎఫ్ఎస్ కాకొల్లు బస్మాకరరావు



గుడివాడ : తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజులలో బండి గోవర్ధనరావు తన తండ్రి బండి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం 250 మంది విద్యార్థులకు ఎస్ఎస్సీ స్టడి మెటిరియల్ అందిచండం అభినందనీయమాని మాజీ ఐఎఫ్ఎస్ కాకొల్లు బస్మాకరరావు అన్నారు. శనివారం స్థానిక ఎన్‌జివో హూమ్‌లో జైభీమ్ జిల్లా ఎస్సీ వెల్ఫేర్ సొసైటి అధ్వర్యంలో మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ,ఎస్టీ బాలబాలికలకు ఉచితంగా మనిమం స్టడీ మెటిరియల్‌ను కోడూరి కృష్ణారావు, యు.రారాజలతో కలసి మాజీ ఐఎఫ్ఎస్ బస్మాకరరావుతో కలసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బండి గోవర్ధనరావును ప్రతి ఒక్కరు అదర్శంగా తీసుకుని తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి సభ్యులు సింగవరపు నాగమల్లికార్జునరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి హూమం



గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో సంకటహర చతుర్దశి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ గణపతి హూమ పూజలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య జరిగిన హూమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులతో కలిసి దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు హూమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కల్యానార్థం మరియు మానవాళి హితం కోరుతూ లక్ష్మీ గణపతి హూమ పూజలు నిర్వహిస్తున్నామని వేదపండితులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ భక్తులు పాల్గొన్నారు.

## తప్పిపోయి భిక్షాటనా చేస్తున్న పిల్లలకు ఆర్‌కె అదరణ



గుడివాడ : పట్టణంలో ఎవరికి ఏ సహాయం అవసరమైన వారికి ఆపదబాదువుడిలా అందుకుంటున్న సామాజీక వేత్త డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) సేవలను ప్రతి ఒక్కరు అదర్శంగా తీసుకోవాలని పట్టణ ప్రముఖులు అన్నారు. శనివారం పట్టణంలో గుర్తుతెలియని ఇద్దరు పిల్లలు ఆకలితో అలమటిస్తూ రోడ్లమీద సంచరించడంతో ఆ పిల్లలకి ఆహారం అందజేసి చైల్డ్ డిపార్ట్మెంట్‌కి అందచేయాలని పోలీసులను కోరిన సామాజిక వేత్త ఆర్‌కె. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ స్థానిక ఎన్టీఆర్ స్టేడియం దగ్గర ఉదయం నాలుగు గంటలకు ఇద్దరు గుర్తుతెలియని పిల్లలు రాజు, వినయ్‌లు సంచరించడంతో వారిని వివరాలు అడిగి తెలుసుకుంటే మనసు ఎంతో భాదకు గురైందన్నారు. గత 10రోజులుగా ఇద్దరు భిక్షాటనతో అకలి నింపుకున్నంట్లు తెలియజేయడం జరిగిందన్నారు. వెంటనే వారికి అహరం అందించి పోలీసులకు అందజేసి చైల్డ్ డిపార్ట్మెంట్‌కి పిల్లల్ని అప్పగించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అర్కే వారియర్స్ షేక్ మీరా షరీఫ్, నూనే అయ్యప్ప, దివిలి సురేష్, మట్ట జగదీష్, చరణ్ తేజ్, గంటా అంజి, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 1న నింగిలోకి పిఎస్ఎల్వి సి-58

(మొదటిపేజీ తరువాయి)


ఇందుకు సంబంధించి ఇస్రో సందర్శకులను ఆహ్వానించింది. ఆన్లైన్ ద్వారా షార్‌లోని విజిటర్స్ గ్యాలరీ నుంచి వీక్షకులను దరఖాస్తులు ఆహ్వానించింది. ఇదిలా ఉంటే ఐదేళ్ల జీవితకాలం కలిగిన ఎక్స్ పో శాటిలైట్ ఒక విభిన్నమైనది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎక్స్ కిరణాల ధ్రువనాన్ని అధ్యయనం చేయడం కోసం దీన్ని రూపొందించింది. బెంగళూరులోని యు.ఆర్ రావు శాటిలైట్ సెంటర్లో తయారుచేసిన ఈ ఉపగ్రహాన్ని ఇప్పటికే శ్రీహరికోటకు తీసుకొచ్చి రాకెట్‌లో అనుసంధానం పనులు చేపట్టారు. భూమికి 650 కిలోమీటర్ల తక్కువ దూరంలో పిఎస్ఎల్వి –సి 58 రాకెట్ ఈ ఉపగ్రహాన్ని విడిచి పెట్టేలా ప్రణాళికలు రూపొందించారు. టెలిస్కోప్‌లాగా పని చేసే ఈ ఉపగ్రహ సేవలో మన దేశానికి ఎంతో ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. పిఎస్ఎల్వి –సి 58 రాకెట్ ప్రయోగం తర్వాత ఆ వెంటనే జి ఎస్ ఎల్ వి మార్కు– 2 ప్రయోగాన్ని కూడా ఇస్రో చేపట్టనుంది.

# విశాఖ పార్లమెంట్‌కు అంబటి!



విశాఖపట్టణం, డిసెంబర్ 30, :భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో లాంఛనంగా చేరారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేయడం కూడా కన్ఫామ్ అయిపోయింది. అయితే, ఆయన గుంటూరులో పర్యటిస్తుండగా అక్కడి నుంచే పోటీ చేస్తారని అంతా భావించారు. కానీ, అందరూ అనుకుంటున్నట్లుగా గుంటూరు కాదు.. మరో ముఖ్యమైన స్థానానికి రాయుడు పేరును పార్టీ పరిశీలిస్తోంది. వైసీపీ సోర్సుల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఆయన్ను వైజాగ్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేయించే విషయాన్ని పరిశీలిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన రాయుడు కుటుంబం ఎన్నో ఏళ్లుగా హైదారాబాద్‌లోనే స్థిరపడింది. రాయుడు వైఎస్సార్సీపీ నేతలు చర్చలు సాగిస్తున్నప్పుడే ఆయన గుంటూరు జిల్లాలోని ఏదో ఒక అసెంబ్లీ స్థానంలో పోటీ చేస్తారని వినిపించింది. పెదకూరపాడు, పొన్నూరు, సత్తెనపల్లి నియోజక వర్గాల్లో అంబటి పోటీ చేసే అవకాశం ఉందనుకున్నారు. ఆయన కూడా ఈ నియోజకవర్గాల్లో పర్యటించారు. వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి మాత్రం మరో విధంగా ఆలోచించారు. అంబటిని వైజాగ్ పార్లమెంట్ బరిలో నిలపాలని అనుకుంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే అంబటి రాయుడుకు చెప్పారని.. ఆయన కూడా అందుకు ఆసక్తిగానే ఉన్నారని పార్టీ ముఖ్య నేతల ద్వారా తెలిసింది. అంబటి రాయుడు వంటి సెలబ్రెటీని అసెంబ్లీకి కాకుండా పార్లమెంట్ కు వాడుకుంటే ఉపయోగం ఉంటుందని జగన్ ఆలోచన. గుంటూరు పార్లమెంట్ స్థానానికి కూడా వైఎస్సార్సీపీకి ఇప్పుడు సరైన అభ్యర్థి లేరు. కిందటి సారి గుంటూరు పార్లమెంట్‌కు పోటీ చేసిన మోదుగుల వేణుగోపాల రెడ్డి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పనిచేయడం లేదు. ఆయనకు పార్లమెంట్ సీటుపై ఆసక్తి ఉందో లేదో తెలీదు. కాబట్టి అంబటి రాయుడు కూడా గుంటూరు పార్లమెంట్ స్థానానికి సరైన అభ్యర్థే. కానీ పార్టీ అధిష్టానం మాత్రం ప్రస్తుతానికి వైజాగ్ పైనే దృష్టి పెట్టింది. విశాఖపట్నంలో రాయుడును బరిలోకి దింపడానికి ముఖ్య కారణం ఉంది. విశాఖ వైఎస్సార్సీపీకి చాలా ముఖ్యమైన సీటు. మొదటి నుంచీ కూడా జగన్ మోహనరెడ్డి వైజాగ్‌పై తన ఇష్టాన్ని చూపుతున్నారు. స్వయంగా తన తల్లి విజయమ్మను 2014లో పోటీ చేయించారు. ఈ ప్రభుత్వం రాజధానిని వైజాగ్‌కు మార్చేందుకు సన్నాహకాలు చేసింది. కోర్టు అడ్డంకులు లేకుంటే రాజధాని షిఫ్టింగ్ కూడా అయిపోయేదే. అనేక రకాలుగా విశాఖ వైసీపీకి చాలా ముఖ్యమైన సీటు. కానీ ఇక్కడ ప్రత్యర్థి పార్టీ చాలా బలంగా ఉంది. రాష్ట్ర మంతటా 2019లో వైసీపీ సునామీ సృష్టించినా విశాఖ నగరంలోని నాలుగు సీట్లూ టీడీపీ గెలుచుకుంది. వైఎస్సార్సీపీ ఎంపీ కూడా చాలా తక్కువ మెజార్టీతో గట్టెక్కారు. అక్కడ గెలవాలంటే కచ్చితంగా జనాల్లో బాగా ప్రాచుర్యం ఉన్న వ్యక్తి కావాలి. అందుకే అంబటిని అక్కడ నుంచి బరిలోకి దింపే ఆలోచన చేశారు. విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను ఇప్పటికే విశాఖ తూర్పు ఇన్‌చార్జ్‌గా నియమించి ఆయనకు అసెంబ్లీ సీటు ఖాయం చేశారు. 2019 లెక్కల ప్రకారం విశాఖ పార్లమెంట్ పరిధిలో 18 లక్షల 25 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఇప్పుడు మార్పులు చేర్పుల తర్వాత 20 లక్షలకు చేరి ఉండొచ్చు. విశాఖ పార్లమెంట్ పరిధిలో రూరల్ ఓటర్లు చాలా తక్కువ. కేవలం 20 శాతం రూరల్ ఓటింగ్ ఉంటే అర్బన్ ఓటర్లు 80 శాతం ఉన్నారు. పార్లమెంట్ పరిధిలోని విశాఖ ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్, గాజువాక, భీమిలి నియోజకవర్గాల్లో మొత్తం అర్బన్ ఓటింగే ఉంది. శృంగవరపు కోటలో మాత్రమే రూరల్ ఓటర్లు ఉన్నారు. 2019 జనసేన తరఫున జేడీ లక్ష్మీనారాయణ పోటీ చేయడంతో టీడీపీ ఈ పార్లమెంట్ స్థానాన్ని కోల్పోయింది. కేవలం 2,875 ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థి మతుకుమిల్లి భరత్ ఓడిపోయారు. అసెంబ్లీ స్థానాల్లో టీడీపీకి 11 వేలకు పైగా మెజార్టీ వచ్చినా పార్లమెంట్ కు వచ్చే సరికే జేడీ లక్ష్మీనారాయణకు ఓట్లేశారు. 2019లో వైసీపీకి 35.7శాతం, టీడీపీకి 35.4, జనసేన 23.6శాతం ఓట్లు వచ్చాయి. జేడీ లక్ష్మీనారాయణ 2 లక్షల 87 వేల ఓట్లను సాధించారు. ఈసారి జనసేన – తెలుగుదేశం కలిసి పోటీ చేస్తున్నాయి. 2019 లెక్కల ప్రకారమే చూసుకుంటే.. రెండు పార్టీల మధ్య కనీసం 20 శాతానికిపైగా ఓట్ల తేడా ఉంటోంది. అర్బన్ లో వైసీపీపై వ్యతిరేకత పెరిగింది కాబట్టి అధికంగా ఎక్కువ ఉండే అవకాశం ఉంది. ఏ రకంగా చూసుకున్నా ఇది టీడీపీకి అడ్వాంటేజ్ ఉన్న సీటు..! వైఎస్సార్సీపీ లెక్క వేరే లాగా ఉంది. కిందటి సారి జనసేన అభ్యర్థిగా జేడీ లక్ష్మీనారాయణ పోటీ చేశారు కాబట్టి అన్ని ఓట్లు వచ్చాయన్నది వాళ్ల అంచనా.. అదే జేడీ ఇప్పుడు కొత్త పార్టీ పెట్టి మరోసారి వైజాగ్ లోనే పోటీ చేసే అవకాశాలున్నాయి. ఆ విషయం ఆయన ఇప్పటికే చెప్పేశారు. విశాఖ పార్లమెంట్‌లో కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువ. భీమిలి, గాజువాకతో పాటు.. సిటీలోని కొన్ని ప్రాంతాల్లో వాళ్ల నెంబర్ చాలా ఎక్కువ. అదే వర్గానికి చెందిన అంబటి పోటీ చేస్తే అడ్వాంటేజ్ ఉంటుందన్న ఆలోచన కూడా ఉంది. ఇక్కడ నార్త్ ఇండియన్ ఓట్లు కూడా కీలకం. వీళ్లు ఇంతకు ముందు బీజేపీకి సపోర్టు చేసేవాళ్లు. బీజేపీ పోటీ నామమాత్రం అయింది కాబట్టి దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిన రాయుడు లాంటి వాళ్లైతే వాళ్ల ఓట్లు సాధించొచ్చు అన్నఆలోచన కూడా ఉంది. అమరావతి ఎఫెక్ట్, సామాజికవర్గాల లెక్కలు తీసుకుంటే గుంటూరులో పోటీ కూడా అంత తేలికేం కాదు. పోయిన సారి జగన్ ప్రభావంలోనూ గల్లా జయదేవ్ నెగ్గుకు రాగలిగారు. అప్పుడు ఉన్నంత వైసీపీ గాలి ఇప్పుడు లేదు. ఇలాంటి పరిస్థితుల్లో గుంటూరు కన్నా విశాఖ బెటర్ అని కూడా అంబటి భావించి ఉండొచ్చు. అందుకే జగన్ చెప్పిన దానికి ఆయన ఓకే అన్నారని టాక్ నడుస్తోంది.

## కేరళ నుంచే వేరియంట్ జేఎన్1 ఎందుకు...



ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా.. కేరళ వారు ఒకరు ఉంటారు అంటారు. ఇది వాస్తవమే. భారత్ లోని మిగతా రాష్ట్రాల కంటే కేరళ చాలా ముందుంటుంది. అన్ని రంగాల్లోనూ ఆ రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుంది కూడా. దేశంలోనే తొలి వంద శాతం అక్షరాస్యత సాధించిన జిల్లా కేరళలోని కొట్టాయం అని 40 ఏళ్ల క్రితమే పాఠ్య పుస్తకాల్లో రాశారు. అంతటి ప్రగతి కేరళ సొంతం.అంతేకాదు.. నర్సింగ్ నుంచి మేనేజ్ మెంట్ దాకా వివిధ రంగాల్లోని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలోనూ కేరళీయులకు మరే భారత రాష్ట్ర పౌరులు సాటిరారు. గల్ఫ్, అమెరికా, కెనడా, సింగపూర్, మలేసియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్.. ఇలా ఎక్కడైనా కేరళ వాసుల విజయ పతాకను చూస్తుంటాం. అనేక ఆయుర్వేద ఔషధాలకు, ప్రకృతి సంపదకు కేరళ రాష్ట్రం నెలవు. అందమైన ఈ కేరల రాష్ట్రం ఇప్పుడు వైరస్‌కు కేరాఫ్‌గా మారుతోంది. దేశంలో కోవిడ్‌తో మొదలు తాజాగా కొత్త వేరియంట్ జేఎన్?1 వరకు అన్ని వైరస్‌ల వ్యాప్తి ఇక్కడి నుంచే మొదలైంది. రాష్ట్రానికి చెందిన 79 ఏళ్ల మహిళలో ఈ కొత్త వైరస్‌ను కనుగొన్నారు. ఇక రాష్ట్రంలో డిసెంబర్ 1 నుంచి 17 వరకు ఈ వైరస్‌తో 10 మంది మరణించడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో అప్రమత్తమైన కేంద్రం.. అన్ని రాష్ట్రాలను అలర్ట్ చేసింది.కోవిడ్ కేసుల్లో దేశంలో కేరళ మొదటి స్థానంలో ఉంది. తొలి కోవిడ్ కేసు కూడా చైనా నుంచి కేరళకు వచ్చిన యువకుడిలోనే నమోదైంది. ఇక తాజాగా కొత్త వేరియంట్ జేఎన్?1 కూడా కేరళలోనే వెలుగు చూసింది. ఇక తాజాగా నమోదవుతున్న కోవిడ్ కేసులు కేరలలోనే ఎక్కువగా ఉంటున్నాయి. డిసెంబర్ 16న, కేరళలో 302 కొత్త కోవిడ్ కేసులు నమోదు కాగా నలుగురు మరణించారు. డిసెంబర్ 10న 109 కేసులు వెలుగు చూశాయి. డిసెంబర్ 12న కేసుల సంఖ్య 200కు పెరిగింది. 17న 300 కొత్త కేసులు నమోదయ్యాయి.జేఎన్?1 కొత్త వేరియంట్‌ను మొదట ఆగస్టులో కేరళలో గుర్తించారు. ఈ వైరస్ అంతకు ముందు చైనా అమెరికా, సింగపూర్‌లో వెలుగు చూసింది. కొత్త ఉప?వేరియంట్ వల్ల కలిగే కోవిడ్?19 కు సంబంధించిన లక్షణాలు, తీవ్రతపై, ఆరోగ్య కార్యదర్శి, రాష్ట్రాలతో ప్రభుత్వం పంచుకున్న అనుబంధంలో, జేఎన్?1 సంక్రమణ ఇతర వేరియంట్ల నుంచి ?వేర్వేరు లక్షణాలను ఉత్పత్తి చేస్తుందో లేదో తెలియదు .నిఫా.. జికా.. కొవిడ్.. మంకీ పాక్స్.. భారత్ లో ఏ వైరస్ కేసయినా తొలిగా కనిపిస్తోంది కేరళలోనే. తాజాగా దేశంలో రెండు మంకీ పాక్స్ కేసులు రాగా.. రెండూ కేరళవే. వీరిద్దరూ ఇతర దేశాల నుంచి వచ్చిన వారే. ఈ ఏడాది ప్రారంభంలో నిఫా వైరస్ కేరళను వణికించింది. అయితే, వ్యాప్తి అక్కడితోనే ఆగిపోయింది. ఇక జికా వైరస్ గురించి కూడా కేరళలో కలకలం రేపింది. ఏడిస్ ఈజిప్టై దోమ కుట్టడం ద్వారా వ్యాపించే ఈ వ్యాధి బారినపడినవారు పెద్దఎత్తున ఉన్నారు.ఇవే దోమలు చికన్ గన్యా, డెంగీని కూడా వ్యాపింపజేస్తాయి. నిఫా వైరస్ గబ్బిలాల నుంచి వ్యాపిస్తుంది. వాటి లాలాజలం, మూత్రం, రక్తంలో ఈ వైరస్ ఉంటుంది. పండ్లు, పందులు, ఇతర మార్గాల ద్వారా మనుషులకు అంటుకుంటుంది. మెదడుపై ప్రభావం చూపే ఈ వైరస్ కారణంగా 40 నుంచి 75 శాతం మంది రోగులు చనిపోయే ప్రమాదం ఉంది.తొలి రెండు కొవిడ్ కేసులు ప్రపంచాన్ని మూడేళ్లుగా వణికిస్తున్న కొవిడ్ కు సంబంధించి భారత్ లో తొలి కేసు కేరళలోనే నమోదైంది. చైనా నుంచి వైద్య విద్యార్థినికి 2020 జనవరి 27న పాజిటివ్ గా తేలింది. రెండో కేసు కూడా ఈ రాష్ట్రంలోనే నమోదైంది. అయితే, వీరు త్వరగానే కోలుకున్నారు. కాకపోతే.. భారత్ లో కొవిడ్ తొలి కేసులుగా ముద్రపడ్డారు. కాగా, తదనంతర పరిస్థితుల్లో కొవిడ్ దేశంలోనే కాక ప్రపంచంలో ఎంతటి ప్రళయం రేపిందో అందరికీ తెలిసిందే. కొవిడ్ రెండో, మూడో వేవ్ లోనూ కేరళలో కేసులు అత్యధికంగా వచ్చాయి.కొత్త వేరియంట్ కేసులు కేరళలో పెరుగుతుండడంతో ఆరోగ్య కార్యదర్శి అన్ని రాష్ట్రాలను అలర్ట్ చేశారు. కోవిడ్ ?19 పరిస్థితిపై నిరంతరం జాగరణను కొనసాగించాల్సిన అవసరాన్ని కేరళకు ప్రత్యేకంగా సూచించారు. జిల్లా వారీగా ఇన్ఫ్లూంజా లాంటి అనారోగ్యం ? తీవ్రమైన అక్యూట్ రెస్పిరేటరీ అనారోగ్యం కేసులను అన్ని ఆరోగ్య సదుపాయాలలో రోజూ ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫాం పోర్టల్‌తో సహా, గుర్తించడానికి ఆయన కోరారు.ఇక కేరళలోనే కొత్త వైరస్‌లు వెలుగు చూడడానికి ప్రధాన కారణం ఇక్కడి నుంచి నిత్యం వేలాది మంది విదేశాలకు రాకపోకలు సాగించడమే. అక్షరాస్యత, ఉన్నత విద్యావంతులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఉద్యోగాలు, ఉపాధి కోసం విదేశాలకు వెళున్నారు. మరోవైపు కేరళ పర్యాటక రాష్ట్రం కావడంతో విదేశీయులు కూడా ఎక్కువగా కేరళకు వస్తుంటారు. ఇత విదేశాలకు వెళ్లే కేరళ వాసులు, కేరళ నుంచి కేరళకు వస్తున్న విదేశీయులు కొత్త కొత్త వైరస్‌లను మోసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కేరళలోనే కొత్త వైరస్‌లు వెలుగులోకి వస్తున్నాయి. ఇక కేరళలో దట్టమైన అడవులు ఉండడం, గబ్బిలాల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటోంది. విదేశాల నుంచి కూడా పక్షులు ఇక్కడికి వస్తుంటాయి. వీటి ద్వారా కూడా కొత్త రకమైన వైరస్‌లు కేరళకు వస్తున్నట్లు తెలుస్తోంది.

## అయోధ్య అంక్షితలతో పట్టణంలో శోభాయాత్ర




గుడివాడ : శ్రీ అయోధ్య రామ మందిరం తీర్థక్షేత్ర ఆధ్వర్యంలో అయోధ్యలో జరగబోయే ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి అనుగుణంగా 2024 జనవరి 1 నుండి 15 వరకు శ్రీరాముని అక్షింతల అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో శోభాయాత్రను నిర్వహించారు. స్థానిక కాకర్ల వీధిలోని గీత భవన్‌లో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలతో అక్షింతల కలశపూజను నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పురవీధులలో శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా అభియాన్ సభ్యులు బొంగు శ్రీదేవి, సహ సభ్యులు జొన్నలగడ్డ కుమారిలు మాట్లాడుతూ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు జరిగే గడప గడపకు ఈ మహత్ఘట్టం ద్వార గుడివాడ పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు శ్రీ రామ సేవకులు ద్వారా అక్షింతలు, రాముని పటం, మందిర నిర్మాణ చిత్రపటం, కరపత్రము అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెదపాటి రవికుమార్, గుంటూరు మల్లికార్జున, టంగుటూరి శ్రీనివాస్, బిజెపి నాయకులు కురాళ్ల శ్యాంసుందర్, మూడెడ్ల శ్రీధర్, ఎర్రపోతు అర్జున్, సురే గాంధీ, కొత్త కిరణ్, పల్లి మురళి, ఇమ్మిడిశెట్టి రాజేష్, రామ భక్తులు పాల్గొన్నారు.

## ఎస్టీ సామాజికి వర్గానికి చెందిన 250 మంది టీడీపీని వీడి వైఎస్సార్సీపీలో చేరిక

### జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే యువతకు భవిషత్తు... ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి..

నంద్యాల జిల్లా డిసెంబర్ 30: రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోనే భవిషత్తు ఉందని.. ప్రధానంగా యువతకు న్యాయం జరుగుతుందని భావించిన నంద్యాల పట్టణం శుక్రవారం రోజున వైఎస్సార్ నగర్, నందమూరినగర్ ప్రాంతాలలోని ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన యువత జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై అలాగే టీడీపీ నాయకుల నిర్లక్ష్యానికి గురికాబడిన వారు కేవలం జగనన్న, శిల్పాకుటుంబంతోనే తమకు న్యాయం జరుగుతుందని వైఎస్సార్సీపీలోకి చేరడం సంతోషంగా ఉందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే ఆద్వర్యంలో నాగరాజునాయక్, దీపక్ నాయక్ ఆద్వర్యంలో వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, మహిళలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి స్వాగతం పలికారు. పార్టీ భలోపేతానికి కృషిచేయాలని వారిని ఎమ్మెల్యే కోరారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 31, డిసెంబరు 2023

## ఇన్నేళ్ళ నిర్బంధం ఇక తొలుగుతుందా?

కొన్నిసార్లు మనం కోల్పోయిందేమిటో మనకు తెలియదు. ఎందుకు కోల్పోయామో తెలియదు. అలాంటప్పుడు ఏం సాధించాలో తేల్చుకోవడం కష్టం. పదేళ్ల కేసీఆర్ పాలన తర్వాత తెలంగాణ ఈ విషయాల్లో లోతైన ఆత్మావలోకనం చేసుకోక తప్పదు. ఆంధ్రా వలస పాలనలో తెలంగాణ ఆత్మగౌరవంతో సహా ఒక ప్రాంతంగా సమాన అవకాశాలన్నిటినీ కోల్పోయింది. అయినా సామాజిక, రాజకీయ చైతన్యాన్ని, ప్రతిఘటనా స్ఫూర్తిని పదిలంగా కాపాడుకుంది. కానీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక సాధించుకున్న వాటికంటే కోల్పోయినవే ఎక్కువ. తెలంగాణకు చాలా సహజమైన ప్రజాస్వామిక భావజాల సంఘర్షణ ఈ పదేళ్లలో ఎట్లా దెబ్బతినిపోయిందో ఈ ప్రాంతం పరిశీలించుకోవలసి ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి తానే నాయకత్వం వహించానని బీఆర్ఎస్ చెప్పుకొనేది. అలాంటి పార్టీ పాలనలో ప్రజాస్వామ్యం అడుగంటిపోయింది. ఇది పెద్ద విషాదం! ఈ స్థితిలో కూడా తెలంగాణ ప్రజలు ఎంతో కొంత నిరసనను వ్యక్తం చేస్తూనే వచ్చారు. అయితే అందులో మునుపటి ఉత్తేజం లేదు, ధిక్కారం లేదు. కేసీఆర్ ఆర్థిక విధానాలతో సహా నిర్బంధం కూడా గతంలాగే వెంటాడింది. వీటిని వేరు చేసి ప్రజాస్వామ్యాన్ని చూడలేం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో మారుమూల పల్లె దాకా తెలంగాణ ఎంత ఉద్రిక్తంగా ఊగిపోయింది? రాష్ట్రం ఎందుకు అవసరమో ఎన్ని రకాల కొత్త వాదనలు కింది నుంచి పుట్టుకొచ్చాయి? ప్రజలు ఎంత సృజనాత్మకంగా వ్యక్తమయ్యారు? సమాజం సజీవంగా ఉందనడానికి ఇదంతా గుర్తు. అదే సమయంలో ఉద్యమంలోని ఆటుపోట్లను అర్థం చేసుకోలేకనే కావచ్చు యువత ఆత్మహత్యలకు పాల్పడింది. అర్ధాంతర మరణాలు, హత్యలు, ఆత్మహత్యలు లేని తెలంగాణ కోరుకున్న జనం దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆ విషాద స్థితిలోనే రాష్ట్రం వచ్చింది. దీన్నుంచి బైటపడక ముందే 2015 ఏప్రిల్ 7న వరంగల్ జైలు నుంచి తీసికెళ్తూ ఐదుగురు ముస్లిం యువకులను పోలీసులు కాల్చేశారు. దీని మీద ఎంఐఎం కూడా ఏమీ మాట్లాడలేదు. ఆ తర్వాత 2015 జూన్ 15న వివేక్ అనే తెలంగాణ విద్యార్థిని పోలీసులు కాల్చి చంపారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో వరంగల్ జిల్లా తాడ్వాయి అడవుల్లో విద్యాసాగర్, శృతి ఎన్‌కౌంటర్ జరిగింది. 2016 మార్చిలో చత్తీస్‌ఘడ్‌లోని బెట్టెంతోగు అనే ప్రాంతంలో ఆరుగురు పక్క రాష్ట్రం వాళ్లతోపాటు తెలంగాణకు చెందిన యూసుబ్‌బీ, సృజన, దలసరి సారక్క (తెలంగాణ ఆదివాసీ) అనే ముగ్గురు యువతుల హత్యలను మర్చిపోవడానికి లేదు. ఇక ఆ తర్వాత ఈ జాబితా చాలా పెరిగిపోయింది. వివేక్ హత్యకు తెలంగాణ ప్రభుత్వానికి సంబంధం లేదని అప్పట్లో పాలక ఆశ్రిత మేధావులు అన్నారు. కానీ అప్పటికే కేసీఆర్ ప్రభుత్వం విప్లవోద్యమం మీదికి పోలీసు బలగాలను మోహరించింది. చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో, గోదావరి తీరమంతా పోలీసు క్యాంపులు పెట్టింది. వెంటాడి హత్యలు చేయడానికి పురికొల్పింది. పైన చెప్పిన ఘటనలే కాదు, 2016 జూన్‌లో ఆదిలాబాద్ జిల్లాలో ముగ్గురు ఆదివాసీ, దళిత యువకులు శోభన్ తదితరులను ఎన్‌కౌంటర్ పేర కాల్చేశారు. ఆ సమయంలో తెలంగాణ పోలీసు ఉన్నతాధికారి ఆ ప్రాంతంలోనే ఉన్నాడని పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ అణచివేత మావోయిస్టుల దగ్గరే ఆగలేదు. 2019 జులై 19న సీపీఐ న్యూ డెమోక్రసీకి చెందిన లింగన్న అనే ఆదివాసీ నాయకుడ్ని కాల్చేశారు. జనశక్తి పార్టీకి చెందిన 9 మందిని టేకులగూడెం ప్రాంతంలో కాల్చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పోలీసులే ఈ ఘటనలకు పాల్పడ్డారు. పక్క రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ జరిగిన సందర్భాల్లో అంత్యక్రియల్లో కుటుంబ సభ్యులను వేధించారు. సంస్మరణ సభలు కాదు కదా, పదో రోజు పది మంది కలిసి కన్నీరు కార్చకుండా అడ్డుకున్నారు. కరోనాతో అడవిలోనే చనిపోయిన మావోయిస్టు నాయకుడు హరిభూషణ్ కుటుంబ సభ్యులు ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పదో రోజు జరుపుకోవాలని ఏర్పాటు చేసుకుంటే తెలంగాణ పోలీసులు దాన్ని జరగనివ్వలేదు. ఆ రోజు పోలీసులు ఎంత దుర్మార్గానికి పాల్పడిందీ ప్రస్తుత గిరిజన సంక్షేమ మంత్రి సీతక్కకు అందరికన్నా బాగా తెలుసు. కరోనా కాలంలో కూడా ఆరుగురు తెలంగాణ కార్యకర్తలను టీఆర్ఎస్ ప్రభుత్వం కాల్చేసింది. మావోయిస్టుల మీది నిర్బంధమే తెలంగాణలో ప్రజాస్వామ్య పతనానికి ఏకైక సూచిక కాకపోవచ్చు. ప్రజాస్వామ్యం అనే అత్యద్భుత భావనను గత పదేళ్లలో అనేక వైపుల నుంచి దెబ్బతీస్తూ వచ్చారు. రైతులకు సంకెళ్లు వేసి వేధించారు. ఆర్టీసీ కార్మికుల మీద ప్రభుత్వం ఒక యుద్ధమే చేసింది. లెక్కకు మిక్కిలి జరిగిన పౌరహక్కుల ఉల్లంఘనలకు గరిష్టంగా విప్లవ రాజకీయాలనే సాకు చేసుకున్నారు. మావోయిస్టు పార్టీ మీద నిషేధం ప్రజాస్వామ్య విధ్వంసానికి కేంద్రంగా పని చేసింది. అందువల్ల ప్రజలు తమకు ఇష్టమైన రాజకీయాలను ప్రకటించుకొనే వీలు లేకుండా చేశారు. ఇష్టమైన సంఘాల్లో, పార్టీల్లో ఉండటం నేరమని వెంటాడి హత్యలు చేశారు. అరెస్టులు చేసి జైళ్లలో తోశారు. మావోయిస్టు పార్టీ పదేళ్ల వార్షికోత్సవ సభను జరగనివ్వకుండా ముందు రోజే వందలాది మందిని అరెస్టు చేశారు. సాగర్, శృతి ఎన్‌కౌంటర్‌కు వ్యతిరేకంగా 200 సంస్థలతో తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన కార్యక్రమంపై ఉక్కుపాదం మోపారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కార్యాలయానికి పోలీసులు తాళం వేసుకొని వెళ్లిపోయారు. చివరికి కోదండరాం ఒక సభను తలపెడితే దాన్ని జరగనివ్వకుండా ఆయన ఇంటి మీద దాడి చేసి తలుపులు బద్దలు కొట్టారు, అరెస్టు చేశారు. గత ప్రభుత్వాలకంటే నాలుగు ఆకులు ఎక్కువ చట్ట వ్యతిరేకంగా ఈ పదేళ్ల పాలన సాగింది. ప్రజలకు రాజకీయ జీవితం లేకుండా చేయాలని అనుకోవడంలోనే ప్రజాస్వామ్య పతనం ఉంది. మావోయిస్టు రాజకీయాలకు అవకాశం లేకుండా చేయడంతో కేసీఆర్ ఈ పని మొదలుపెట్టాడు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ తెలంగాణ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్‌గా మారిపోయింది. ఆ తర్వాత అదే చట్టం కింద పదహారు ప్రజాసంఘాలను టీఆర్ఎస్ ప్రభుత్వం నిషేధించింది. దానికి కూడా మావోయిస్టులతో సంబంధం అనే ఆరోపణ తప్ప ఆధారాలేవీ లేవు. అనేక రాజకీయ విశ్వాసాల, ఆచరణ రూపాల కూడలిగా వర్ధిల్లిన తెలంగాణను కేసీఆర్ ఏం చేశాడో, తెలంగాణ ఏం కోల్పోయిందో గుర్తిస్తే తప్ప ప్రజాస్వామ్య పునరుద్ధరణ సాధ్యం కాదు. కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధర్నా చౌక్ గురించి మాట్లాడుతున్నారు. అక్కడ మావోయిస్టు రాజకీయ వ్యక్తీకరణకు చోటు ఉంటుందా? రాడికల్ విద్యార్థి సంఘం, సింగరేణి కార్మిక సమాఖ్య వంటి సంఘాలకు అవకాశం ఉంటుందా? ప్రతిపక్ష పార్టీ నుంచి ఇలాంటి సంస్థలన్నిటికీ చోటు ఉంటేనే కదా భావవ్యక్తీకరణ నిండైన అర్థాన్ని సంతరించుకొనేది.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# ప్రజలే చరిత్రను నిర్మిస్తున్నారు



గాజా పై దాడులు ఆపకపోతే ప్రపంచ ఇంటర్నెట్ పై కూడా దాడి చేస్తామని హౌతీలు హెచ్చరించారు. బాబ్ ఎల్ మండెప్ జలసంధికి దగ్గర సముద్ర భూగర్భజలాల నుంచి వెళ్తున్న సముద్ర కేబుల్ నెట్ వర్క్ వైర్ లను కత్తిరించేస్తామన్నారు. ప్రపంచంలో వున్న ఇంటర్నెట్ డేటా 99 శాతం సబ్ మెరైన్ కేబుల్స్ ద్వారానే జరుగుతుంది. 2023 అక్టోబరు 7న హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసిన తరువాత గాజా పై ఇజ్రాయెల్ ప్రతీకార బాంబుదాడులతో యుద్ధం మరింత వికృతరూపం ధరించింది. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థుల కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని కార్పెట్ బాంబుదాడులను సాగిస్తోంది. కొరియా, వియత్నాం యుద్ధాలలో ఒక్క అంగుళంకూడా వదలకుండా కార్పెట్ బాంబుదాడులను చేసి అమెరికా మారణహోమాన్ని సృష్టించింది. అదే చరిత్రను పునరావృత్తం చేస్తూ, ఇజ్రాయెల్ సైన్యం నాన్‌స్టాప్ బాంబు దాడులుచేస్తూ, గాజాలో ఇళ్ళను భూమట్టంచేస్తూ శ్మశానానందాన్ని పొందుతుంది. తన పై దాడి చేసిన హమాస్ వారిని పట్టుకోలేక, 21 వేలమందికి పైగా సామాన్య అమాయక ప్రజలను హతమార్చింది. ఇందులో 70 శాతం మంది చిన్న పిల్లలు, మహిళల తోపాటుగా జర్నలిస్టులు, డాక్టర్లు కూడా వున్నారు. తీవ్ర అననుకూల పరిస్థితులలోవార్తలను సేకరిస్తూ, సంఘర్షణలను, బాంబుదాడులను చిత్రీకరిస్తూ 90 మంది జర్నలిస్టులు తమ ప్రాణాలనర్పించారు. హ్యూమన్ రైట్స్ వాచ్ గత వారం ఇజ్రాయెల్ ప్రభుత్వం యుద్ధ నేరానికి పాల్పడిందని ఆరోపించింది. ప్రజలకు ఆహారం, నీరు అందకుండా కృత్రిమ కరువు ను సృష్టించి ప్రజల ప్రాణాలను తీస్తున్నఇజ్రాయల్ ప్రధాని నెతన్యాహూ ని ఈ నాటి హిట్లర్ అని టర్కీఅధ్యక్షుడు ఎర్డొగాన్ అన్నాడు. అంతేకాకుండా గాజా పై ఈ పిచ్చి దాడులను ఆపేయాలి.'ఇజ్రాయల్ వెంటనే ఈ మాడ్నెస్ ని, దాడులను ఆపాలి." అన్నారు. పాలస్తీనా ప్రజలకు అండగా మేమున్నామంటూ, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజా ప్రదర్శను ఇస్తాంబుల్ పట్టణంలో నిర్వహించారు. మలేసియా ప్రధాని అన్వర్ఇబ్రహీమ్, మలేసియా ఒక స్వతంత్ర సార్వభౌమ దేశమని, అమెరికా వత్తిడులకు లొంగమన్నారు. తమహక్కులకోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న పాలస్తీనియన్లకు పూర్తి సహకారం అందిస్తామని పెద్ద ప్రజా ప్రదర్శనను నిర్వహించారు. కొలంబియా అధ్యక్షుడు పెట్రో. దక్షిణ ఆఫ్రికా అధ్యక్షుడు రామఫొస్ , అమెరికా, జర్మనీ, బ్రిటన్, ప్రపంచ ప్రజలు గాజా ప్రజలకుఅండగా వుంటామన్నారు.

**మానవ కల్పిత కరువు**

గాజాలోని పాలస్తీనియన్లకు అవసరమయిన ఆహారంలో కేవలం 10 శాతం మాత్రమే అందుతున్నదని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. (ఖచీ) ఏజెన్సీలు మరియు (చీంఉ)లు, సహాయ సంస్థల భాగస్వామ్యం అయిన ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ ప్రచురించిన ఒక నివేదికలో, గాజాలో ఉన్న కుటుంబాలు, ఆకలి సంక్షోభంలో తీవ్రమైన ఆహార అభద్రతతో బాధపడుతున్నట్లు పేర్కొంది. గాజాలోని మొత్తం 23 లక్షల జనాభా అతిపెద్ద మానవ కల్పిత కరువు ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించింది. తక్షణ కాల్పుల విరమణ కోసం ఐ రా స పిలుపునిచ్చేందుకు వీల్లేదని అమెరికా వీటోని ప్రయోగించి తన సామ్రాజ్యవాద స్వభావాన్ని మరోసారి నిరూపించుకున్నది. గాజాలో మానవతావాద పరిస్థితి మరింత భయంకరంగా మారడంతో ఇజ్రాయెల్ సైనిక చర్య సమర్థించలేనిదిగా మారడంతో, టెల్ అవీవ్ యొక్క బలమైన మద్దతుదారు అయిన యునైటెడ్ స్టేట్స్, జర్మనీ, బ్రిటన్ లలోకూడా ప్రజలు తిరగబడుతున్నారు. ప్రభుత్వాలు ఇరుకున పడుతున్నాయి. ఎర్ర సముద్రంలోని "ఇజ్రాయెల్-లింక్డ్" నౌకలపై యెమెన్ హౌతీ మిలీషియా వారి దాడులను తీవ్రతరం చేయడంతో వివాదం మధ్యప్రాచ్యంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తోంది.

ఇజ్రాయల్-పాలస్తీనాకు పరిమితమయిన యుధభూమి సముద్రానికి మారింది.

పాలస్తీనాకు మద్దతిస్తున్న హౌతీ రెబెల్స్ ఎర్రసముద్రాన్ని (రెడ్ సీ) యుధ క్షేత్రంగా మార్చుకుని ఇజ్రాయల్ తో సంబంధమున్న దేశాల నౌకలపై డ్రోన్లు, క్షిపణు లతో దాడులను చేస్తున్నారు. ప్రపంచ వాణిజ్య రంగంలో ముఖ్యమైన నౌకా రవాణా రంగంలో అత్యంత కీలకమైన మార్గం ఎర్రసముద్ర నౌకా మార్గం. ఈ మార్గం ద్వారానేఅమెరికా, ఐరోపా దేశాలు ఆసియా, ఆఫ్రికా దేశాలతో వ్యాపారం చేసి లాభాలను ఆర్జిస్తూన్నాయి. ఆఫ్రికా చుట్టూ తిరిగిరాకుండా ఈజిప్ట్ లోని సూయజ్ కాలువ-ఎర్రసముద్రం మీదుగా ఆంతర్జాతీయ వాణిజ్యంసాగుతోంది. బాబ్ ఎల్ మండెప్ జలసంధి వద్ద మార్గం చాలా సన్నంగా 29 కి.మీ. మాత్రమే వుండటం వలన సముద్ర నౌకలపై దాడులకు అనువుగా వుంది. దగ్గరలో వున్న ఎమెన్ ను స్థావరంగా చేసుకుని హౌతీ రెబెల్స్ వాణిజ్య నౌకలపై దాడుల ద్వారా, అంజర్జాతీయ వాణిజ్య సమాజాన్ని గాజాలో మారణహోమాన్ని ఆపమని కోరుతున్నారు. ఇజ్రాయల్ కు, అమెరికాకు, యూరప్ లను హడలెత్తిస్తున్నారు. మొత్తం ఆంతర్జాతీయ సమాజానికి అల్టిమేటం ఇస్తున్నారు. అమెరికా నేతృత్వంలోని 10 దేశాల మిలిటరీ బలగాలను ఎర్రసముద్రం లోకి దించి హౌతీలను ఎదుర్కోవాలని అమెరికా"ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్" వ్యూహాలను రచిస్తున్నది. యుధ నౌకల పహారా తో సముద్ర నౌకల ను దాడులనుండి రక్షించటానికి ఎర్రసముద్ర (రెడ్ సీ) సంకీర్ణ రక్షణ కూటమిని అమెరికా ఏర్పాటు చేసింది. ఈ కూటమిలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, బహరైన్, సేచెలెస్, స్పెయిన్, నార్వే, నెదర్లాండ్, కెనడా, ఇటలీతో 10 దేశాలున్నాయి. ప్రాంతీయ దేశాలలో బలమైన సౌదీ అరేబియా, ఈజిప్ట, చేరలేదు. ఒక్క బహ్రైన్ దేశం ఈ కూటమిలో చేరింది. బ%ఎ%రైన్ దేశం జనాభాలోనూ, వైశాల్యంలోనూ, సైనిక శక్తి లోకూడా చిన్నదేశమే. కూటమిలో చేరటానికి అన్ని నాటో దేశాలు ఉత్సాహం చూపటంలేదు. గాజా పై దాడులు ఆపకపోతే ప్రపంచ ఇంటర్నెట్ పై కూడా దాడి చేస్తామని హౌతీలు హెచ్చరించారు. బాబ్ ఎల్ మండెప్ జలసంధికి దగ్గర సముద్ర భూగర్భజలాల నుంచి వెళ్తున్న సముద్ర కేబుల్ నెట్ వర్క్ వైర్ లను కత్తిరించేస్తామన్నారు. ప్రపంచంలో వున్న ఇంటర్నెట్ డేటా 99 శాతం సబ్ మెరైన్ కేబుల్స్ ద్వారానే జరుగుతుంది.

హౌతీ లు కొత్తగా నౌకల పైననే కాకుండా , ప్రత్యక్షంగా అమెరికా యుధనౌకలపైనా, ఇజ్రాయల్ పోర్టలపై కూడా దాడులను మొదలెట్టారు. అమెరికా యుధనౌకలు హౌతీల మిస్సైల దాడిని ఆపలేకపోయాయి. వందలకొలదీ నౌకలు సముద్రంలో లంగరు వేసి ఆగిపోయాయి. అతి పెద్ద, యం.స.సీ యునైటెడ్ వాణిజ్య నౌక పై డిసెంబర్ 26న హౌతీ మిలిటరీ మిస్సైల్ తో దాడి చేసినట్లుగా వెల్లడించింది. గెలక్సీ లీడర్ అనే ఇజ్రాయల్ వ్యాపారి నౌకను హైజాక్ చేసి 25 మంది సిబ్బందిని ఎమెన్ లో నిర్బంధించారు. ఇజ్రాయల్ తో అంటకాగుతున్న ఇండియా నౌకలను కూడా వదలలేదు. ఇండియా వస్తున్నఎం.వి.కెమ్.ఫ్లూటో నౌక పైనా, సౌదీనుండి వస్తున్న ఎం.వి.సాయిబాబా నౌకల పైన కూడా డ్రోన్ దాడులు జరిగాయి. భారతదేశం 3 యుధనౌకలను కాపలాగా పంపించింది. అందులో"ఐ యన్ యస్ మారముగో"గైడెడ్ మిస్సైల్ విధ్వంసక నౌక కూడా వుంది.

**ప్రపంచ ప్రజలు ఉద్యమించాలి**

నౌకలు రెడ్ సీ ద్వారా రోజుకి 16 నాటికల్ మైళ్ళ వేగంతో ప్రయాణించి 25 రోజులలో యూరప్ ని చేరగల్గుతున్నాయి. ఎర్రసముద్రాన్ని తప్పించి ఆఫ్రికా చుట్టూ తిరిగి గుడ్ హోప్ మార్గం ద్వారా ప్రయాణించటానికి 43 రోజులు పడ్తుంది. వ్యయ ప్రయాసలకోర్చిరూట్ మార్చే ప్రయాణానికి 9 రోజులనుండి 30 రోజులు ఆలస్యమవుతుంది. 15 రోజులు ప్రయాణ కాలం పెరిగితే నౌకకు ఇంధనం ఖర్చు అదనంగా 10లక్షల డాలర్ల వుతాయి. వందకు పైగా వాణిజ్య నౌకలు రూటు మార్చుకున్నాయి. ఆఫ్రికా చుట్టూ తిరిగి వెళ్తున్నాయి. ఆయిల్ ధరలు 3 శాతం పెరిగి ఒక బారల్ చమురు ధర 80 డాలర్లకు చేరింది. భీమా కంపెనీలు ప్రతి కంటైనర్ మీద 700 డాలర్ల సర్ ఛార్జి విధిస్తున్నారు. నిత్యవసరవస్తువులన్నిటికీ ఆసియా, ఆఫ్రికా దేశాలపై ఆధారపడిన అమెరికా యూరప్ దేశాలు సరుకుల రవాణా ఆలస్యాన్ని భరించలేవు. ఖర్చు పెరుగుతుంది. ఆసియా దేశాలకు చమురు సహజ వాయువు దిగుమతులు కష్టవుతాయి. ప్రపంచవ్యాపితంగా ధరలు పెరిగి ద్రవ్యోల్బణం సంభవించి ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తుంది. అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రమాదంగా పరిణమించిన సమస్యను పరిష్కరించాలంటే గాజా పై ఇజ్రాయల్ 83 రోజుల మానవ హననాన్ని ఆపేటట్లుగా ప్రపంచ ప్రజలు ఉద్యమించాలి. టెక్నాలజీ, ఆయుధాలు సమస్యలన్నిటినీ పరిష్కరిస్తాయనే విశ్వాసం అన్నిసార్లూ వాస్తవం కాదని పాలస్తీనీయులు, హౌతీలు నిరూపించారు. ప్రపంచంలో అత్యంత ఆధునిక టెక్నాలజీ సహాయంతో ఏదైనా ముందే కనుక్కోగలమనే ఇంటలిజెన్స్ నెట్ వర్క్ వున్నదనుకుని విర్రవీగే ఇజ్రాయల్ ప్రభుత్వం, హమాస్ దాడిని ముందే పసిగట్టలేకపోయింది. హఠాత్తుగా జరిగిన అక్టోబర్ 7 దాడిని జీర్ణించుకోలేక సాగిస్తున్నవిశృంఖలదాడులు హమాస్ ని పట్టుకోవటం లో విఫలం చెంది విచక్షణారహితంగా సామాన్యప్రజలను హతమారుస్తున్నారు. 200 డాలర్లతో తయారయ్యే డ్రోన్ లతో , లక్షలకోట్ల డాలర్ల విలువ చేసే నౌకలను హౌతీలు హడలెత్తిస్తున్నారు. లక్షల కోట్ల అంతర్జాతీయ వాణిజ్యం సంక్షోభం లోకి జారేటట్లున్నది. వరస ఎదురుదెబ్బలు తింటూ, డాలర్ పతనం ప్రారంభమయి, ఉక్రెయిన్ లోకూడా భంగపడబోతున్న అమెరికాకు ఇజ్రాయల్ దుశ్చర్యలను చివరకంటా బలపరచటం సాధ్యంకాదు. ప్రజలే చరిత్రను నిర్మిస్తున్నారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్న మోదీ

పార్లమెంటు శీతాకాల సమావేశాలలో 146 మంది ఎంపీలను మోదీ ప్రభుత్వం బహిష్కరించింది. సభలో పదికి పైగా బిల్లులు చర్చ లేకుండానే ఆమోదం పొందాయి. ఈ బిల్లులు సామాన్య ప్రజల జీవితాలను ఎలా ప్రభావితం చేస్తాయనే కనీస చర్చ సభలో జరగకపోవడం విచారకరం. వలసవాద తరహా నియంతృత్వ పాలన కోరుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధోరణికి ఇది అద్దం పడుతుంది. ఈ సెషన్‌లో ఆమోదించబడిన బిల్లులలో శాంతిభద్రతలు, ఆర్థిక సమస్యలు, విశ్వవిద్యాలయాలు, మీడియా తదితర అంశాలు ఉన్నాయి. సీఆర్‌పీసీ, ఐపీసీ చట్టాలు వలసవాద బిల్లులని చెప్పి, 'భారతీయ న్యాయ సంహిత', 'భారతీయ నాగరిక్ సురక్ష సంహిత' పేరిట కొత్త నియంతృత్వ బిల్లులను ప్రవేశపెట్టారు. ఐపీసీలోని సెక్షన్ 124(ఎ) దేశద్రోహానికి సంబంధించినది. ఈ వివాదాస్పద సెక్షన్‌ను ప్రభుత్వం రద్దు చేయాలని లేదా సవరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దానిని అనుసరించి, ప్రభుత్వం నూతన చట్టంలో సెక్షన్ 150ని జోడించింది. కానీ దీని వివరణ దేశద్రోహ సెక్షన్ కంటే ఎంతో క్లిష్టంగా ఉంది. నూతన బిల్లు ప్రకారం, ఏదైనా ప్రాంతంలో ప్రాంతీయ హక్కుల కోసం పోరాటం చేసినా కఠినంగా శిక్షించే అవకాశం ప్రభుత్వానికి లభిస్తుంది. ఇంకా భావ ప్రకటన స్వేచ్ఛ, డిజిటల్ రంగంలోని సోషల్ మీడియా వంటి అంశాలపై కూడా ఈ నూతన చట్టాలు దాదాపు పూర్తిస్థాయి నియంత్రణ సాధిస్తాయి. దాంతో వ్యక్తుల భావవ్యక్తీకరణ స్వేచ్ఛ హరింపబడే అవకాశం ఉంది. రెండవ అతి ముఖ్యమైన బిల్లు ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతరుల నియామక ప్రక్రియకు సంబంధించినది. పార్లమెంటులో రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ద్వారా కమిషన్ సభ్యుల నియామకం జరిగిన ఎన్నికల కమిషన్ స్వయం ప్రతిపత్తిని కలిగి ఉంటుంది. అయితే, తాజా సవరణలో మోదీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ స్వేచ్ఛను, ఎన్నికల స్ఫూర్తిని పలుచన చేసింది. కొత్త సవరణతో ఎన్నికల కమిషన్ నిర్మాణం పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోకి వెళ్ళినట్టే. ప్రభుత్వంలో అధికారంలో ఉండే పార్టీలు నియమించే ఈ ఎన్నికల కమిషన్ స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణ ఎలా నిర్వహిస్తుంది? ఎన్నికల కమిషన్ నిర్ణయం కోర్టులో కూడా సవాలు చేయలేని సందర్భంలో ఎన్నికల కమిషన్‌పైన, ఎన్నికల నిర్వహణపైన ప్రజలకు ఎలా విశ్వాసం ఉంటుంది?పోస్ట్ ఆఫీస్ బిల్లుల సవరణలు ఇంకా దారుణంగా ఉన్నాయి. ఏదో కారణం చూపించి పోస్ట్ ఆఫీసు ద్వారా పంపించే ఉత్తరాలను చదివే అధికారం ప్రభుత్వం గుంజుకోవడం దేనికి నిదర్శంగా నిలుస్తుంది? మనం పంపించే అతిముఖ్యమైన ఉత్తరాలు సరైన సమయంలో చేరకపోయినా, లేదా ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వం ఆపివేసినా కనీసం దానిపై నష్టపరిహారం కోరే హక్కును కూడా ప్రజలకు లేకుండా చేశారు.



ఈ బిల్లులు దేశంలోని ప్రతి పౌరుని జీవన విధానంపై, స్వేచ్ఛపై ప్రభావాన్ని చూపుతాయి. ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్ వల్ల ప్రభుత్వం బిల్లులను చర్చ లేకుండానే ఆమోదించగలిగింది. తద్వారా ప్రజల పక్షాన తలెత్తే సందేహాలు, ప్రశ్నలకు అవకాశం లేకుండా చేశారు. పార్లమెంటును ఏకపక్ష ప్రదర్శనగా కుదించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ముఖ్యమైన బిల్లుల విషయంలో ప్రభుత్వం కనీసం చర్చకు అవకాశం లేకుండా ఆమోదించడం ప్రజాస్వామ్య విలువలను తాకట్టు పెట్టినట్టే! బీజేపీ నిరంకుశ, మూస పాలనకు పార్లమెంటులో ఆ పార్టీ వైఖరి నిదర్శనంగా నిలుస్తుంది. నరేంద్ర మోదీ నియంతృత్వ విధానాల నుంచి దేశాన్ని రక్షించడానికి దేశంలోని అన్ని లౌకిక ప్రజాస్వామ్య పార్టీలు 'ఇండియా' కూటమిగా అవతరించాయి. కాంగ్రెస్, ఇండియా కూటమి ద్వారానే దేశంలో ప్రజలకు స్వేచ్ఛ, శాంతియుతమైన జీవనం, ప్రజాస్వామ్య పాలనతో పాటుగా అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక సామాజిక భద్రత లభిస్తుంది.

# సెకండ్ జాబితా.... ఇరవై మంది ఔట్

గుంటూరు, డిసెంబర్ 30, :అసెంబ్లీ నియోజకవర్గాలపై సీఎం జగన్ విస్తృత కసరత్తు కొనసాగిస్తున్నారు. శుక్రవారం కూడా పలువురు నేతలు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు.సీఎం కార్యాలయానికి వచ్చినవారిలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, విజయవాడ తూర్పు కన్వీనర్ దేవినేని అవినాష్ తదితర నేతలు వెళ్లారు.. అయితే, కొంత మంది వివిధ పనులపై వస్తుండగా.. కొన్ని సెగ్మెంట్లలో మార్పుల నేపథ్యంలో వీరి రాకకు ప్రాధాన్యత ఏర్పడింది.మరోవైపు తాడేపల్లిలోని సీఎంవోకు వచ్చారు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి.. గిద్దలూరు సహా ప్రకాశం జిల్లాలో పలు నియోజకవర్గాల ఇంచార్జీల మార్పు పై సీఎంతో చర్చించే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గిద్దలూరు, ఎర్రగొండపాలెం, దర్శి, పర్చూరు వంటి సెగ్మెంట్లపై వైసీపీ అధిష్టానంతో బాలినేని శ్రీనివాసరెడ్డి చర్చలు జరపనున్నారట.. ఇప్పటికే ప్రకాశం జిల్లాలో ఏ నియోజకవర్గంలో ఎలాంటి మార్పులు జరుగుతాయో అనే చర్చ సాగుతోంది. తొలి విడతలో 11 సెగ్మెంట్లలో మార్పులు చేసింది వైసీపీ అధిష్టానం.. ఇక, రెండో విడత లిస్ట్ రెడీ అయ్యిందని.. రేపో మాపో లిస్ట్ వస్తుందనే చర్చ సాగుతోంది. రెండో లిస్ట్ లో సుమారుగా 25 నియోజకవర్గాల్లో మార్పులు ఉండే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. గత కొంతకాలంగా మంత్రి రోజా స్థానం మారుస్తారనే చర్చ సాగుతూ వచ్చింది.. ఓ దశలో రోజాకు అసలు సీటు డౌటే అనే ప్రచారం సాగింది.. కానీ, నగరిలో మంత్రి ఆర్కే రోజా స్థానం సేఫ్ అని తెలుస్తోంది.. అంతే కాదు.. మంత్రి అంబటి రాంబాబు నియోజకవర్గం కూడా నో ఛేంజ్ అంటున్నారు. ఇక, దర్శి బాధ్యతలు మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డికి ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. కానీ, ఎమ్మిగనూరు పై ఇంకా స్పష్టత రాలేదు.. ఎమ్మిగనూరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా చెన్నకేశవరెడ్డి ఉన్నారు.. ఇప్పటికే ఆయనకు 82 ఏళ్ళ వయస్సు రావటంతో ప్రత్యామ్నాయం ఆలోచిస్తోందట పార్టీ హైకమాండ్.. ఎమ్మిగనూరు నుంచి బుట్టా రేణుక లేదా చెన్నకేశవ రెడ్డి ప్రతిపాదించే అభ్యర్థికి ఇచ్చే ఛాన్స్ ఉందంటున్నారు.మైలవరం ఎమ్మెల్యేగా ఉన్న వసంత కృష్ణప్రసాద్ తానే పోటీ చేయబోనని ప్రకటించారు.. కానీ, ఎమ్మెల్యే వసంతను పిలిచి వైసీపీ అధిష్టానం బుజ్జగించిందట.. మరోసారి పోటీకి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేసిందట.. దీంతో.. మరోసారి పోటీకి రెడీ అవుతున్నారట వసంత కృష్ణప్రసాద్. అయితే, రెండో జాబితాలో 30 నియోజకవర్గాల్లో మార్పులు ఉంటాయనే చర్చ సాగుతుండగా.. ఫైనల్‌లిస్ట్ వస్తేగానీ.. ఆయా స్థానాల్లో నేతల టెన్షన్‌కు తెరపడేలా లేదు.

# హిందూపురం నుంచి గోరంట్ల ఔట్



అనంతపురం, డిసెంబర్ 30,:హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ ను జగన్ పక్కన పెట్టారు. కనీసం అసెంబ్లీ సీటుకు కూడా ఆయన పేరు పరిగణించలేదు. గత ఎన్నికల ముందు అనూహ్యంగా తెరపైకి వచ్చిన మాధవ్ కు హిందూపురం ఎంపీ సీటు ఇచ్చారు. ఆయన అంచనాలకు అనుగుణంగా ఎంపీగా మాధవ్ గెలుపొందారు. అయితే గత ఐదేళ్లుగా మాధవ్ వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. ఆయన మార్పు అనివార్యంగా మారింది. అయితే ఇప్పుడు మాధవ్ ను తప్పించడంతో ఎవరు పోటీ చేస్తారన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అయితే సరైన అభ్యర్థిని బరిలో దించేందుకు జగన్ మాస్టర్ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పార్టీ పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదు. సర్వేల్లో సైతం ప్రతికూల ఫలితాలు కనిపిస్తున్నాయి. ఎక్కడికక్కడే అభ్యర్థులపై వ్యతిరేకత కనిపిస్తోంది. దీంతో పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్పు చేయాలని జగన్ భావిస్తున్నారు. హిందూపురం ఎంపీ స్థానంపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అక్కడ నుంచి ఎంపీ అభ్యర్థిగా శాంత అనే మహిళను తెరపైకి తెచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఆమెతో పోటీ చేయిస్తారని ప్రచారం జరుగుతోంది. ఆమె కర్ణాటక కు చెందిన శ్రీరాములు సోదరి. ఈయన గతంలో బిజెపి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం గా పని చేశారు. గాలి జనార్ధన్ రెడ్డి మైనింగ్ సామ్రాజ్యంలో ఆయనది కీలక పాత్ర. 2009లో కర్ణాటక నుంచి తన సోదరి శాంతను ఎంపీగా పోటీ చేయించి గెలిపించుకున్న సందర్భాలు ఉన్నాయి.గాలి జనార్దన్ రెడ్డి, బళ్లారి శ్రీరాములు ఒకప్పుడు జగన్ వ్యాపార భాగస్వామ్యులేనని ఆరోపణలు ఉండేవి. గత రెండు ఎన్నికల్లో బళ్లారిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు పొందుతూ వస్తోంది. ఇటీవల ఎన్నికల్లో గాలి జనార్దన్ రెడ్డి తో పాటు బళ్లారి శ్రీరాములు సామ్రాజ్యాలు కూలిపోయాయి. బిజెపి టిక్కెట్ రాదని తెలుసుకున్న గాలి జనార్దన్ రెడ్డి సొంత పార్టీ పెట్టుకున్నారు. గాలి జనార్దన్ రెడ్డి ఒక్కరే గెలిచారు. బళ్లారి నుంచి మరోసారి ఎంపీగా పోటీ చేయాలని శ్రీరాములు భావిస్తున్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే హిందూపురం అభ్యర్థి కోసం జగన్ ప్రయత్నాలు చేస్తున్నారు. అప్పుడే శాంత పేరు వెలుగులోకి వచ్చింది. దీంతో ఆమె ఎంపిక దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. ఇప్పటికే ఇతర అవసరాల కోసం రాజ్యసభ సీట్లను బయట రాష్ట్రాల వారికి కేటాయించారు. ఆర్ కృష్ణయ్య, నిరంజన్ రెడ్డి, పరిమళ్ నత్వానీ లకు ఛాన్స్ ఇచ్చారు. ఇప్పుడు ఏకంగా లోక్ సభ అభ్యర్థులను సైతం పక్క రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఈ పరిస్థితిని పార్టీలో సీనియర్లు తప్పుపడుతున్నారు.

# రోజూ వచ్చి డ్యూటీ చేయండి

**జియ్యాని శ్రీధర్‌పై పారిశుధ్య కార్మికుల ఆగ్రహం**



విశాఖపట్నం, డిసెంబరు 30 : 'ఇరవై ఏళ్లుగా చెత్త ఎత్తుతున్నాం. మా కష్టాలు ఎవరికి చెప్పినా తీర్చడం లేదు. అరకొరగా ఇచ్చే జీతాలు చాలకపోవడంతో పెంచాలని సమ్మె చేస్తుంటే పోలీసుల సాయంతో మీరు వచ్చి చెత్త ఊడుస్తున్నారు. మా సమస్యలు తీర్చండి. లేదంటే రోజూ వచ్చి ఈ డ్యూటీ చేయండి'...అంటూ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై పారిశుధ్య కార్మికులు అసహనం వ్యక్తంచేశారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు తమ డిమాండ్ల సాధనకు వారం రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. నగరంలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడంతో జనం ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు అప్రమత్తమయ్యారు. కార్పొరేటర్లు, వార్డు సచివాలయ సిబ్బంది సహాయంతో శనివారం స్పెషల్‌డ్రైవ్‌కు పిలుపునిచ్చారు. అందులో బాగంగా డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ జీవీఎంసీ 52వ వార్డు పరిధిలో పారిశుధ్య నిర్వహణ స్పెషల్‌డ్రైవ్‌లో పాల్గొన్నారు. కార్మికులు అడ్డుకునేందుకు యత్నించగా...పోలీసులు నియంత్రించారు. దీంతో డిప్యూటీ మేయర్‌తోపాటు కొందరు తాత్కాలిక పారిశుధ్య కార్మికులు కొంతసేపు రోడ్లను ఊడ్చి చెత్త పోగులను వాహనాల్లోకి లోడింగ్ చేయడం ప్రారంభించారు. ఇంతలో సమ్మెలో ఉన్న కొందరు మహిళా కార్మికులు డిప్యూటీ మేయర్‌తో వాగ్వాదానికి దిగారు. కార్మికులకు నచ్చజెప్పేందుకు ఆయన యత్నించగా కార్మికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏళ్ల తరబడి అరకొర జీతాలతో పనిచేస్తున్నామని, పెంచాల్సిందిగా కొన్నేళ్లుగా కోరుతున్నా పట్టించుకోకపోవడంతో సమ్మెకు దిగామని...పోలీసుల సహాయంతో దానిని విచ్ఛిన్నం చేసేందుకు యత్నించడం అన్యాయమంటూ విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఒక మహిళా కార్మికురాలు...'మీరే రోజూ వచ్చి డ్యూటీ చేయండి' అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# ఏపీపీఎస్సీపై జోకులు... సర్వర్లు డౌన్

విజయవాడ, డిసెంబర్ 30, :ఎన్నికల ఏడాదిలో వైసీపీ ప్రభుత్వం రెండు కీలక నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఏపీపీఎస్సీ ద్వారా గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. ఇందులో గ్రూప్-2 కి సంబంధించి దరఖాస్తులు ఆన్ లైన్ లో స్వీకరిస్తున్నారు. గ్రూప్-1 దరఖాస్తుల ప్రక్రియ జనవరి-1 నుంచి మొదలవుతుంది. అయితే ఈ దరఖాస్తులు అప్ లోడ్ చేసే క్రమంలో ఉద్యోగార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అభ్యర్థులెవరైనా ఆన్ లైన్ లో దరఖాస్తు నింపాలంటే ముందుగా వన్ టైమ్ ప్రొఫైల్ రిజిస్ట్రేషన ప్రక్రియ పూర్తి చేయాలి. గతంలో పోటీ పరీక్షలు రాసినవారు ఆల్రెడీ ఈ ఖాళీ పూర్తి చేసి ఉంటారు. కొత్తగా అప్లై చేసేవారు వారి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ని తొలిసారి పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇక్కడే అసలు సమస్య మొదలవుతుంది. ఈ ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వర్ స్లో అవుతోంది. ఫొటో, సంతకం అప్ లోడ్ చేసేందుకు కూడా ఎక్కువ సమయం పడుతోంది. ఖాళీ పూర్తి చేసిన తర్వాత అసలు అప్లికేషన్ నింపాల్సి ఉంటుంది. ఆ వివరాలను అప్లికేషన్ లో సరిపోల్చుకుంటూ స్థానికత ఖాళీ నింపాల్సి ఉంటుంది. జోన్ పరిధి కూడా ఇక్కడే డిక్లేర్ చేయాలి. వివిధ పోస్ట్ లకు సంబంధించి విద్యార్హతలను కూడా ఇక్కడే పేర్కొంటారు. ఈ తతంగం పూర్తయ్యాక ఫైనల్ గా ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఫీజు కట్టే సమయంలో పదే పదే సర్వర్ స్లో అవుతోంది. ఆన్ లైన్ లో ఫీజు ట్రాన్సాక్షన్ పేజ్ ఓపెన్ అయ్యేలోపు సైట్ స్లో అవడంతో అప్లికేషన్ పూర్తి చేసేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి ఖాళీ పూర్తిచేసేందుకయినా, ఆ తర్వాత అప్లికేషన్ నింపేందుకయినా 10 నిమిషాల సమయం సరిపోతుంది. అన్ని సర్టిఫికెట్లు మన దగ్గర ఉంటే.. 10 నిమిషాల్లో అప్లికేష్ ప్రాసెస్ పూర్తి చేయొచ్చు. కానీ దాదాపు 3 గంటల సమయం పడుతుందని కొంతమంది అభ్యర్థులు చెబుతున్నారు.

రాత్రి వేళ రద్దీ తక్కువగా ఉంటుందనే ఉద్దేశంతో అందరూ రాత్రి వెబ్ సైట్ ఓపెన్ చేస్తున్నారు. దీంతో రాత్రి కూడా సర్వర్ సమస్య తీరడంలేదు. బాగా పొద్దుపోయిన తర్వాత మాత్రమే సర్వర్ దరఖాస్తు నింపడానికి అనుకూలంగా ఉంటోంది. ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు ఇవ్వడమే ఆలస్యం. అందులో అప్లికేషన్ ప్రాసెస్ మరీ ఆలస్యం అవుతోందని నెటిజన్లు జోకులు పేలుస్తున్నారు. కొంతమంది బహిరంగంగానే సోషల్ మీడియాలో తమ అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. అయితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరూ కామెంట్లు చేయడంలేదు. టెక్నాలజీలో ఎంత అభివృద్ధి చెందినా ప్రభుత్వానికి సంబంధించిన సర్వర్ల స్పీడ్ లేకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యమైన ఏపీపీఎస్సీ సర్వర్ అయినా స్పీడ్ గా ఉండాలి కదా అంటున్నారు. ఇకనైనా వెబ్ సైట్ నిర్వహణ విషయంలో ప్రభుత్వం చొరవ చూపితే బాగుంటుందని అంటున్నారు ఉద్యోగార్థులు. గ్రూప్-2 దరఖాస్తుల సమర్పణకు జనవరి 10 చివరి తేదీ. దీంతో చివరి రోజుల్లో రద్దీ మరింత పెరిగే అవకాశముంటుందనే అంచనా ఉంది. ఇకనైనా అధికారులు ఈ సమస్యకి పరిష్కారం చూపించాలంటున్నారు నిరుద్యోగులు.

# న్యూ ఇయర్ వేడుకల పేరుతో పిచ్చి వేషాలు వేస్తే సహించేది లేదు: గుడివాడ డిఎస్పి శ్రీకాంత్



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి: నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద లేదా పోలీసులు అనుమతించిన చోట్ల సంతోషంగా జరుపుకోవాలని గుడివాడ డి.ఎస్.పి శ్రీకాంత్ సూచించారు. వేడుకల పేరుతో మద్యం సేవించి రోడ్లపై ఇష్టం వచ్చినట్లు వాహనాలు నడిపితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు 31వ తేదీ అర్ధరాత్రి పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పూర్తిస్థాయిలో విధుల్లో ఉంటూ , అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటారని డిఎస్పి తెలియజేశారు. ఆర్భాటాలకు పోయి అర్ధరాత్రి రోడ్లపైకి వచ్చి పిచ్చి వేషాలు వేస్తే ఉపేక్షించే పరిస్థితి లేదని చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీకాంత్ హెచ్చరించారు. సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు శ్రీకాంత్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును

| సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును | మీ డిపాజిట్ లభించే వడ్డీ |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్:9133312134

కావలెను
స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

## క్రైస్తవ నేతలకు సీతారామలక్ష్మి సన్మానం



భీమవరం, డిసెంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని శనివారం జిల్లా పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి టిడిపి క్రైస్తవ నాయకులను సత్కరించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా క్రిస్మస్ ను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని క్రిస్మస్ పండుగ రోజున తాను లేకపోవడం వల్ల నేడు క్రైస్తవ సోదరులతో సెమీ క్రిస్మస్ వేడుక జరుపుకుంటున్నామని తెలిపారు. 125 సంవత్సరాల చరిత్ర కలిగిన భీమవరం రూపాంతర దేవాలయాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆధునిక హంగులతో పునర్మించిన క్రైస్తవు సోదరులకు అభినందన తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, కొల్లేపర శ్రీనివాస్, రేవు వెంకన్న, గూడూరి సుబ్బారావు, వీరవల్లి శ్రీనివాస్, కౌరు పృథ్విశంకర్ లతో క్రైస్తవ టిడిపి నాయకులను సత్కరించారు. సత్కారం పొందిన వారిలో టిడిపి నాయకులు ఎద్దు ఏసుపాదం, మైలాభత్తుల ఐజాక్ బాబు, మరపట్ల శ్యాంబాబు, మాత సురేష్ బాబు, నేల పాటి రవికిరణ్, పోతుల వనేష్, చిన్నం కమలహాసన్ తదితర ఎస్సీ సెల్ నాయకులు ఉన్నారు.

## అంగన్వాడీలకు ప్రభుత్వం న్యాయం చేయాలి



భీమవరం, డిసెంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో అంగన్వాడి ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మెకు పశ్చిమగోదావరి జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చుక్కా సాయిబాబు సంఘీభావం తెలిపారు. అంగన్వాడి ఉద్యోగుల నిరసన శిబిరం వద్ద సాయిబాబు మాట్లాడుతూ గత 20 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పోరాటాన్ని ఆణిచివేస్తూ వారి డిమాండ్లను పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి జగన్ కు రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ కౌన్సిలర్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎద్దు ఏసుపాదం, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మైలాభత్తుల ఐజాక్ బాబు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కాకర చిట్టిరాజు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాళ్ళ వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు కొండ్రు శ్రీనివాస్, చల్లబోయిన గోవింద్, మల్లువలస రాము, సతివాడ హరిబాబు, మాంతి గణపతి, వాసర్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యాసంస్థల ప్రాంగణంలో ప్రారంభమైన విజ్ఞాన ప్రదర్శన



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 30: కొత్తపల్లి ఆదర్శ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులుచే తయారు చేయబడిన విద్య వైజ్ఞానిక ప్రదర్శనను కాకినాడ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రవికుమార్ చే ప్రారంభించబడింది. ఈ ప్రదర్శనలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు 106 మోడల్స్ ప్రాజెక్టను తయారు చేయడం జరిగింది. ఆదర్శ ఫార్మసీ కళాశాలలో సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నన్నయ యూనివర్సిటీ రిజిస్టార్ ప్రొఫెసర్ సుధాకర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఇటువంటి ఫార్మసీ కళాశాలలను స్థాపించి విద్యార్థులకు ఫార్మసీ విద్యను అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. కళాశాల డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు సమయం విలువ తెలుసుకొని ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రగళ్లపాటి కనకరాజు,కార్యదర్శి పి నాగమణి,డైరెక్టర్ హారిక, ప్రవళిక,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాద్, కోఆర్డినేటర్ పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు డాక్టర్ రాజలక్ష్మి సంఘీభావం



ఆచంట, డిసెంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత 19 రోజులుగా సమ్మెబాట పట్టిన అంగన్వాడీ ఉద్యోగులకు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి సంఘీభావం తెలిపారు. శనివారం ఆమె పశ్చిమగోదావరి జిల్లా ఆచంట పోడూరులలో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలను కలిసి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన మొండి వైఖరి విడనాడి అంగన్వాడీలకు న్యాయం చేయాలని లేదంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మహిళా కమిటీ అధికార ప్రతినిధి సత్యవతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వల్లూరి మాధురి, మాజీ కౌన్సిలర్ బోరా చిన్నాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం కల్పిస్తే విజయం సాధిస్తా: నేతికొప్పుల శ్రీలత



కలసపాడు ప్రజాపాలన ప్రతినిధి:కలసపాడు మండలంఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు యువతకు ప్రాధాన్యత కల్పించి రాజకీయ రంగంలో నేటి యువత సమాజానికి సేవ చేసేందుకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని బద్వేల్ అసెంబ్లీ పరిధిలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో పోటీ చేసేందుకు పలువురు యువత ముందుకు వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. కాశి నాయన మండలంలోని పిట్టిగుంట గ్రామానికి చెందిన నేతి కొప్పుల శ్రీలత ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసేందుకు నేనున్నానంటూ పత్రికలలో వచ్చిన విషయం తెలిసిందే. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగరీత్యా తిరుపతిలో ఉంటున్న శ్రీ లత కుటుంబం ఇటీవల రాజకీయ పార్టీలలో యువతకు ప్రాధాన్యత ఇస్తామంటూ ఇటు వైసిపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి యువతకు పెద్దపీట వేస్తామంటూ పిలుపునిచ్చిన విషయం తెలుసుకున్న ఆశావహులు అధికార పార్టీ లేదా ప్రతిపక్ష పార్టీలలో పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నారు. ఇటీవల బహిరంగంగా మహిళా మణులు కూడా పోటీలో ఉన్నామంటూ పేర్కొనడం వింటూనే ఉన్నాం అయితే అధికార వైఎస్ఆర్సిపి పార్టీలో నైనా, టిడిపి లోనైనా కూడా బద్వేల్ బరిలో ఉండాలనే సంకల్పం తో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేము బద్వేలు నియోజకవర్గంలో మాకు ఓసి ,యస్ సీ కులాలలో బంధుఘనం అధికంగా ఉన్న దని మా భర్త రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారైనందున అధికార, ప్రతిపక్ష పార్టీలు తమకు అవకాశం ఇస్తే పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నామని తెలిపారు బద్వేలు.నియోజకవర్గంలో మాకు 90 వేల వరకు ఓటు బ్యాంక్ ఉన్నదనే విషయం అందరికీ తెలిసిందే. మా భర్త శివారెడ్డికి అన్ని మండలాల్లో బంధువులు స్నేహితులు ఉండడంతో పోటీలో నిలవాలని ముందుకు వచ్చామని అధికార పార్టీలో కానీ అవకాశం కలిపిస్తే, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తానని తమకు ఓటు వేసి ఆదరించాలని నియోజకవర్గ ప్రజలను కోరుతున్నానని ఆమె వివరించారు.

## వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ ఖాయం: చాగంటి చిన్న



నరసాపురం, డిసెంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రజలకు మేలు చేసే బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి జగన్ భీమవరంలో జరిగిన బహిరంగ సభలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి చేసిన చేసిన వ్యాఖ్యలు ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసాపురం నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకుడు చాగంటి మురళీకృష్ణ (చిన్న) అన్నారు. శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ భీమవరంలో జగన్ బహిరంగ సభ నిర్వహించిన లూథరన్ గ్రౌండులో శతాబ్దాల నాటి వృక్షాలను తొలగించడం దుర్మార్గ చర్యని దీని ద్వారా మీరు సమాజానికి ఏం చెప్పదలుచుకున్నారని పరదాల చాటున తిరిగే ముఖ్య మంత్రికి చెట్లు తొల గించాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసేందుకు భీమవరం వచ్చిన ముఖ్యమంత్రి రాష్ట్రానికి, భీమవరం నియోజకవర్గానికి తాను చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పడం మాని తమ అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం, తమ పార్టీ పొత్తులపై విమర్శలు చేయడం సరికాదని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తమ పార్టీ పొత్తుల విషయం ముఖ్యమంత్రికి ఎందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా అంగన్వాడి మహిళలు తమ డిమాండ్ల పరిష్కారం కొరకు సమ్మెబాట పట్టారని, రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయని, రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, పరిశ్రమలు రాక నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని తన బహిరంగ సభలో వీటిపై మాట్లాడవలసిన ముఖ్యమంత్రి సమస్యలను పక్కన పెట్టి ప్రతిపక్ష పార్టీల పొత్తులపై, పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం ఆయన నీచ రాజకీయాలకు నిదర్శన మని మురళీకృష్ణ విమర్శించారు. రాష్ట్రంలో రానున్న నూతన సంవత్సరంలో తెలుగుదేశం- జనసేన ప్రభుత్వం రావడం ఖాయమని వైసిపిని సాగనంపి వైసీపీ విముక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలిపేందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు చేస్తున్న కృషి ఫలించడం ఖాయమని మురళీకృష్ణ స్పష్టం చేశారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వం కొండంత అండగా భీమా చెక్కును అందజేసిన అధినేత పవన్



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 30: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చెందిన అమర సూర్య భాస్కర రావు గత 3 నెలల క్రితం దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన గత 6 నెలల క్రితం జనసేన పార్టీలో క్రియాశీల సభ్యత్వం నమోదు చేయించుకున్నందుకు గాను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల రూ. భీమా చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ దేశం మొత్తం మీద అనేక రాజకీయ పార్టీలు ఉన్నాయి. వాటిలో ఎంతో మంది కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడుతూ ఉంటారు. అలాంటి వారికి అనుకోకుండా ఏమైనా జరిగి వారి ప్రాణాలు కోల్పోతే ఆయా రాజకీయ పార్టీల నుండి ఏవిధమైన ఆసరా లభించదు. కానీ ఎక్కడా లేని విధంగా జనసేన పార్టీలో మాత్రమే ఉన్న ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదు అనేది చాలా గర్వించదగ్గ విషయం అని అన్నారు. జనసేన పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే జనసైనికులు కానీ, వీరమహిళలు కానీ, ఎవరైనా క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించుకున్న వారికి దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం సంభవించి వారు మృతి చెందితే వారి కుటుంబానికి జనసేన పార్టీ తరపున అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా 5 లక్షల ప్రమాద బీమా చెక్కును అందించడం జరుగుతుంది అని అన్నారు. అంతేకాకుండా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయించిన వాలంటీర్లు దోసపాటి సుబ్బారావు, బజన రాజేష్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## బాపట్ల అసెంబ్లీ సీటు రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్



బాపట్ల జిల్లా ప్రజపాలన డిసెంబర్ 30: స్థానిక బాపట్ల రథం బజార్ లోని యాత్రి నివాసంలో శనివారం విలేకరుల సమావేశంలో ఓసి రెడ్డి సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు జి. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 36,000 కు పైగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారని అందులో ఎక్కువ శాతంఓరుగంటి రెడ్లు ఉన్నారని, పేర్కొన్నారు. గతంలో అనేకసార్లు బాపట్ల రెడ్లు ఎమ్మెల్యేలుగా గెలవడం జరిగిందని పేరుతో రెడ్లకు అన్యాయం చేయవద్దని ప్రధాన రాజకీయ పార్టీలను ఆయన డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలలో బాపట్ల అసెంబ్లీ స్థానానికి అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికి అసెంబ్లీ టికెట్టు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓరుగంటురెడ్లు అత్యధిక శాతం ఉన్నారా ఉన్నారని వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు కల్పించి 10 శాతం రిజర్వేషన్లు పొందేందుకు %జుఃం% సర్టిఫికెట్స్ జారీ చేసే నిబంధనలు సరళీకృతం చేయాలని కరుణాకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెడ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి తున్న నేపథ్యంలో ఓరుగంటి రెడ్లకు కూడా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఓసి రాష్ట్ర యూత్ అధ్యక్షుడుజి. గోవిందరెడ్డి, బసవ పున్నారెడ్డి, కళ్ళం హరినాథ రెడ్డి, భోగి రెడ్డి రమేష్ రెడ్డి, దండి కనకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.ఏ సిబ్బంది సమ్మెకు మద్దతు తెలియజేసిన యుటిఎఫ్ గోకవరం మండల శాఖ



గోకవరం ప్రజా పలన డిసెంబర్ 30: జిల్లా కేంద్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎస్.ఎస్. ఏ ఉద్యోగులు చేస్తున్న 11వ రోజుకు చేరిన నిరవధిక సమ్మెకు గోకవరం మండల శాఖ సంపూర్ణ మద్దతును తెలియజేసింది. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.నాగభూషణం మాట్లాడుతూ ఎస్ఎస్ఎ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రతి నెల ఒకటో తేదీని వారికి జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే యుటిఎఫ్ గోకవరం మండల శాఖ అధ్యక్షులు ఆర్.హరనాధ్ మరియు ప్రధాన కార్యదర్శి పి.వి.ఎస్ ఆర్. త్రిమూర్తులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణం అమలు పరచాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. వీరు చేస్తున్న సమ్మెకు యుటిఎఫ్ గోకవరం మండల శాఖ తరపున 5వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించడం జరిగింది.

## జగన్‌వి నీచ రాజకీయాలు: బొమ్మిడి నాయకర్



భీమవరం, డిసెంబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి జగన్ తన భీమవరం పర్యటనలో ప్రజా వేదికపై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై చేసిన విమర్శలను ఖండిస్తూ భీమవరం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు(చినబాబు) నిర్వహించిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, తెదేపా- జనసేన రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ పాల్గొని జగన్ వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రతిపక్ష నేతలపై విమర్శలు రాజకీయ పరంగానే ఉండేవని కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి, వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలకు పాల్పడడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. జగన్ రాష్ట్రానికి పట్టి పీడిస్తున్న ఒక చీడ పురుగని అయన వ్యాఖ్యానించారు. జగన్ రాష్ట్రంలో నేటి వరకు యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని అసమర్థత పాలన చేస్తున్నాడని మండిపడ్డారు. జగన్ రాక్షస పాలన సహించలేక, రాష్ట్రంలో ఉపాధి లేక ఉత్తరాంధ్ర ప్రజలు వలసలు వెళ్ళే పరిస్థితి చూస్తున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాలకోసమే టీడీపీతో పొత్తు పెట్టుకున్నామని రాబోయే రోజుల్లో జనసేన - టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా నాయకర్ స్పష్టం చేశారు.

## ప్రతి పంటకు ఈకేవైసీ చేయించాలి



బద్వేలు, ప్రజాపాలన ప్రతినిధి: శనివారం బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ సిద్ధవటం గోపవరం అట్లూరు మండలాల కు చెందిన 33 మంది రైతు భరోసా కేంద్ర సహాయకుల కు మరియు మండల వ్యవసాయ అధికారులకు ఏ.డి.ఏ. కార్యలయం లో ఒక్క రోజు శిక్షణ మరియు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో రబీ లో పంటల సాగు,ఈ పంట నమోదు, పంట కోత ప్రయోగాలు, ఎరువుల అందుబాటు, ఉత్తమ యాజమాన్య పద్ధతులు, పిఎం కిసాన్ , చిరు ధాన్యాలు సాగు,నానో యూరియా ,కిసాన్ డ్రోన్స్ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించ డం జరిగింది. పలు సూచనలు, సలహాలు సిబ్బందికి ఇవ్వడం జరిగింది. ప్రతి రైతుకు ఈ పంట నమోదు, ఈకేవైసి చేయించాలి.. అన్ని రకాల ఎరువులని అందు బాటులో వుంచాలి.. పంట కోత ప్రయోగాలను జాగ్రత్తగా నిర్వహించాలి. చిరు ధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచుటకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. డ్రిప్, స్ప్రింక్లర్ వినియోగాన్ని పెంచాలి. రైతు భరోసా కేంద్రం సహాయకులు రైతులకు ఎల్లవేళల అందు బాటులో ఉండి అన్ని రకాల సేవలు అందించాలి..నానో యూరియా, జీవన ఎరువులు, విత్తన శుద్ధి వంటి అంశాల నుంచి విస్తృత అవగాహణ కల్పించాలి. ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించి పెట్టుబడి వ్యయాన్ని గణనీయంగా తగ్గించాలి. రైతు కొన్న విత్తన పాకెట్స్,లేబుల్స్, బిల్ల్ పంట కోత పూర్తి అయ్యేంత వరకూ దాచుకోవాలి..విత్తన మొలక శాతం నిర్ధారణ తర్వాతే విత్తుకోవాలి.. స్థానిక మార్కెట్ యార్డు లోని డా.వైఎస్సార్ సమీకృత విత్తన, ఎరువు విత్తన నాణ్యత ప్రయోగ శాలలో రైతులు ఉచితంగా నాణ్యత పరీక్ష చేయించుకోవాలి.






# పని విధానమే కారణం...

కరోనా సమయం నుండి చాలా సంస్థలు ఉద్యోగులకు ఇంటి నుండి పని చేసే అవకాశం కల్పించాయి. అయితే కరోనా తర్వాత కూడా ఇదే సదుపాయాన్ని కొన్ని సంస్థలు కొనసాగించాయి. అయితే మరికొందరు వారంలో కొన్ని రోజులు ఇంటి నుండి పని చేసి కొన్ని రోజులు ఆఫీస్‌కి వెళ్ళే విధంగా ఉద్యోగులకు అవకాశమిచ్చారు. దీని వల్ల సంస్థ ఉత్పాదన పెంచుతూనే మహిళా ఉద్యోగులకు తమ వర్క్ లైఫ్‌ను బ్యాలన్స్ చేసుకునేందుకు కొంత వెసులుబాటు దొరికింది. ఈ పని విధానాన్ని ఈ ఏడాది చాలా సంస్థలు అమలు చేశాయి. ఈ పద్ధతిని హైబ్రీడ్ పని విధానం అంటున్నారు. అయితే ఈ పద్ధతి వల్ల మహిళలకు ఇంట్లోనే ఉండి పని చేస్తున్నామనే కాస్త ఆనందం దొరికినా కొన్ని విషయాల్లో మాత్రం భార్యాభర్తల మధ్య విభేదాలకు ఇది కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. రేపటితో ఈ ఏడాది ముగియబోతున్నది. ఈ సందర్భంగా ఈ పని విధానం జంటల మధ్య బంధాన్ని ఎలా కనుమరుగు చేస్తుందో తెలుసుకుందాం...

సాధారణంగా మహిళలకు ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఇంటి పనులు, ఆఫీస్ పనులతోనే సమయం సరిపోతుంటుంది. అలాంటప్పుడు జంటలు ఒకరితో ఒకరు గడపడానికి తగిన సమయం కూడా దొరకదు. కానీ ఇంటి నుండి పని విధానంలో ఈ లోటు కాస్త తగ్గిందనే చెప్పుకోవాలి. ఇందులో భాగంగా వారంలో సగం రోజులైనా ఇద్దరూ ఇంట్లోనే కలిసి పని చేసే అవకాశం దొరుకుతుంది. దీంతో ప్రయాణ సమయం వృథా కాకుండా... ఆ సమయం ఇద్దరూ కలిసి గడపడానికి వెచ్చించవచ్చు. అయితే కొన్ని జంటలు ఇలా మిగుల్చుకోవాల్సిన సమయాన్ని కూడా పనికి కేటాయిస్తున్నట్టు, ఇంట్లో ఉన్నా ఈ అదనపు పని వేళల వల్లే ఇద్దరి మధ్య పొరపచ్చాలొస్తున్నట్టు నిపుణులు చెబుతున్నారు. ఈ



ఈ సమయమే కరువవుతున్నట్టు నిపుణులు చెబుతున్నారు. ఈ పని విధానంలో భాగంగా ఇద్దరూ కలిసి ఇంట్లో దగ్గరగా పని చేసుకోవడం వల్ల. దొరికిన ఆ కాస్త సమయం కలిసి గడపడానికి వెచ్చించడం లేదంటే ఆ సమయంలో ఇంటి బాధ్యతలు నిర్వర్తించడంతోనే సరిపోతుందని, ఈ బిజీ లైఫ్‌స్టైల్ ఇద్దరిలో మానసిక ఒత్తిళ్లకు కారణమవుతుందంటున్నారు నిపుణులు. మరికొంతమంది తమ భాగస్వామి వ్యక్తిగతంగా వారి పనుల్లో నిమగ్నమైనా దాన్ని నెగెటివ్ భావనతో చూడడం, వారిపై అనుమాన వ్యక్తిగతంగా వారి పనుల్లో నిమగ్నమైనా దాన్ని నెగెటివ్ భావనతో చూడడం, వారిపై అనుమాన పడడంతోనూ ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలొస్తున్నాయంటున్నారు. అనుబంధంలో చిచ్చుపెట్టే ఈ సమస్యను అధిగమించాలంటే ఒకరినొకరు అర్థం చేసుకోవడం, నమ్మడం, ఎవరికి వారు కాస్త వ్యక్తిగత సమయం కేటాయించుకోవడం దాన్ని గౌరవించడం వంటి అంశాలన్నీ కీలకమే.

### అదనపు పనులు వద్దు

హైబ్రిడ్ వర్కింగ్‌లో భాగంగా కొన్ని రోజులు ఇంటి నుంచి పని చేసినంత మాత్రాన అటు ఆఫీస్ పనులు, ఇటు ఇంటి బాధ్యతలు ఏమాత్రం తగ్గవు. కాకపోతే ఆఫీస్‌కెళ్లేందుకు వెచ్చించే ప్రయాణ సమయం మాత్రం ఇక్కడ కలిసొస్తుంది. అయితే ఈ సమయాన్నీ అదనపు పనులకు కేటాయించడం వల్ల వర్క్ లైఫ్ బ్యాలన్స్ అదుపు తప్పుతుంది. ఇదే మానసిక ఒత్తిడి, ఆందోళన, యాంగ్జైటీ వంటి సమస్యలకు దారి తీస్తుంది. పోనీ ఈ మానసిక సమస్యల్ని భాగస్వామితో పంచుకుందామంటే కొంత మంది ఈ విషయంలోనూ ఆసక్తి చూపకపోవడం, వాళ్ల పరిస్థితి విన్నా అండగా నిలబడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇద్దరి మధ్య సఖ్యత కొరవడుతుంది. ఇదే అనుబంధాన్ని బీటలు వారేలా చేస్తుందంటున్నారు నిపుణులు. అందుకే ఇద్దరూ ఇంటి నుంచి పని చేసినా, ఆఫీస్‌కెళ్లినా ప్రతి పనినీ కలిసి పంచుకోవడం, ఒకరి మానసిక సమస్యల్ని మరొకరు పంచుకోవడం అర్థం చేసుకోవడం వల్ల మనకంటూ భాగస్వామి తోడున్నారన్న భరోసా ఉంటుంది. ఈ మద్దతే ఇద్దరి మధ్య అన్యోన్యతను పెంచుతుంది.

### డిజిటల్ డీటాక్స్ అవసరం

ఇంట్లోనే ఉన్నా ఈ రోజుల్లో కొందరు ఫోన్లు, వాట్సప్‌లలోనే మాట్లాడుకోవడం, సందేశాలు పంపుకోవడం వంటివి చేస్తున్నారు. ఇక వర్క్ ఫ్రం హోం పని విధానంలో బిజీగా ఉన్న భర్యా భర్తల్లో చాలా మంది ఇదే పద్ధతిని కొనసాగిస్తున్నారంట. దీని వల్ల ఇద్దరూ కలిసి ఏకాంతంగా గడిపే సమయం కూడా కనుమరుగవుతున్నట్టు నిపుణులు చెబుతున్నారు. అది అప్పటికప్పుడు అనుబంధపై ప్రతికూల ప్రభావం చూపకపోయినా రోజులు గడిచే కొద్దీ జంటల మధ్య అన్యోన్యతను దెబ్బ తీస్తుందంటు న్నారు. ఇలా జరగకూడదంటే జంటలు రోజులో కాసేపు డిజిటల్ డీటాక్స్ పాటించడం తప్పనిసరి అని చెబుతున్నారు. అలాగే మొబైల్స్, ల్యాప్‌టాప్స్ వంటి వాటిని దూరం పెట్టి ఇద్దరూ కలిసి సమయం కేటాయించడమే దీని ముఖ్యోద్దేశం. మీరు ఆఫీస్‌కి వెళ్లినా, ఇంటి నుంచి పని చేసినా ఈ అలవాటును రోజూ కొనసాగిస్తే అనుబంధాన్ని దృఢం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.

భేదాభిప్రాయాలు క్రమంగా ఇద్దరి అనుబంధాన్ని దూరం చేస్తున్నాయని వారంటున్నారు. ఇకపై ఇలా జరగకుండా ఉండాలంటే వేళకు పని ముగించుకోవడం, భాగస్వామికి తగిన సమయం కేటాయించేలా ప్రణాళిక వేసుకోవడం తప్పనిసరి అంటున్నారు.

### వ్యక్తిగత సమయం

దాంపత్య బంధం దృఢమవ్వాలంటే ఇద్దరూ కలిసి సమయం గడపడం ఎంత ముఖ్యమో ఎవరికి వారు కాస్త వ్యక్తిగత సమయం కేటాయించుకోవడమూ అంతే ముఖ్యం. అయితే హైబ్రిడ్ వర్కింగ్ కారణంగా చాలా జంటలకు

## ఆమెకే సాధ్యమట!


సమాజం ఎన్నో మార్పులు సంతరించుకుంటోంది. నిరంతరం చెందుతున్న అభివృద్ధితో పాటు మన జీవనశైలీ మారిపోతోంది. ఈ క్రమంలోనే మహిళలు ఇంటా బయటా తామేంటో నిరూపించుకుంటున్నారు. వీళ్ళేం చేయగలరు అనే నిర్లక్ష్యపు మాట నుంచి వాళ్ళు మాత్రమే చేయ గలరనేంతగా మార్పు వచ్చింది. అన్ని రంగాల్లోనూ ధైర్యంగా నెగ్గుకురావడం మహిళలకు వెన్నతో పెట్టిన విద్య అని ఓ పరిశోధన రుజువు చేసింది. ఆ వివరాలేంటో మనమూ తెలుసుకుందాం...

ఒకేసారి వేర్వేరు పనులు చేయ డమే మల్టీ టాస్కింగ్. ప్రస్తుత ప్రపంచంలో ముందడుగు వేయాలంటే పోటీపడక తప్పదు. ఉరుకుల పరుగుల జీవితంలో మల్టీ టాస్కింగ్‌లో నిష్ణాతులు అయితే కానీ ముందుకు సాగలేని పరిస్థితి. ఇక మహిళల జీవితంలో అయితే ఈ మల్టీ టాస్కింగ్ తప్పనిసరిగా మారిపోయింది. ఒక పక్క వంట పని చూసుకోవాలి, మరోపక్క పిల్లల్ని బడికి సిద్ధం చేయాలి, ఇంకో పక్క ఇంటికి వచ్చే వారికి సమాధానం చెప్పుకోవాలి. ఇవి మాత్రమే కాకుండా వారూ ఉద్యోగాలు చేస్తుంటే.. ఇక ఆ హడావుడి గురించి మాటల్లో చెప్పలేం. మొత్తానికి ఇంట్లోనే ఉండే గృహిణులైనా, ఆఫీసుల్లో పనిచేస్తున్న ఉద్యో గినులైనా... మల్టీ టాస్కింగ్ మాత్రం తప్పనిసరిగా మారిపోయింది.

ఈ మల్టీటాస్కింగ్ చేయడంలో మగవారికీ, ఆడవారికీ మధ్య ఏమన్నా తేడా ఉందేమో అన్న అనుమానం వచ్చింది రష్యాకు చెందిన కొందరు పరిశోధకులకి. తమ అనుమానాన్ని నివృత్తి చేసుకునేందుకు గాను 140 మందిని ఎంచు కున్నారు. వీరిలో 69 మంది మగవారు కాగా, 71 మంది ఆడవారు. వీరిలో 20 నుంచి 65 ఏండ్లలోపు వయసు కలిగిన వారు ఉన్నారు. వీరందరికీ కూడా ఒకేసారి వేర్వేరు పనులు అప్పగించారు. ఉదాహరణకు ఒక చేత్తో వేర్వేరు ఆకారాలలో ఉన్న వస్తువులను వేరు చేస్తూ, మరో చేత్తో వేరు వేరు అంకెలని వరుసక్రమంలో ఉంచమన్నారు.

ఈ మల్టీటాస్కింగ్ చేస్తున్న సమయంలో అభ్యర్థుల మెదడు ఎలా పని చేస్తోందో తెలుసుకొనేందుకు ఎమ్మారై పరీక్షలు కూడా చేసి చూశారు. దీంతో మల్టీటాస్కింగ్ చేసే సమయంలో మగ వారి మెదడు ఆడవారి మెదడుకంటే ఎక్కువ శక్తిని వినియో గించుకోవడాన్ని గమనించారు. అలాగే వేర్వేరు పనులు ఒకేసారి చేయాల్సి వచ్చినప్పుడు, వారి మెదడు లోని వేర్వేరు భాగాలన్నీ కలసి పని చేయాల్సి వచ్చిందట. కానీ ఆడవారిలో మెదళ్ళ మాత్రం ఎలాంటి హడావుడీ లేకుండా అతి తక్కువ సమయంలో, అతి తక్కువ శక్తిని ఉపయోగిస్తూ... వేర్వేరు పనులను ప్రశాంతంగా నిర్వహించేశాయి. 50 ఏండ్లు దాటిన తర్వాతగానీ ఆడవారిలో మల్టీటాస్కింగ్ సామర్థ్యంలో తగ్గు దల కనిపించడం లేదని వారు ఈ పరిశోధనతో తేల్చారు.

ఆడవారిలో కనిపించిన ఈ ప్రత్యేకతకి కారణం ఏమిటన్నది మాత్రం పరిశోధకులకు ఇంకా అంతుపట్ట లేదు. బహుశా ఇంటిని చక్కదిద్దుకునే ప్రయత్నంలో ఆడ వారికి అప్రయత్నం గానే ఈ నైపుణ్యం వచ్చి ఉంటుంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనే మనో నిబ్బరంతోనే ఇది సాధ్యపడి ఉంటుంది. కానీ ఒకేసారి ఇన్నేసి పనులు చేస్తున్నారు కదా అని.. వారితో వీలైనంత చాకిరీ చేయించుకోవడమే బాధ కలిగించే విషయం.



# అటు పార్టీ.. ఇటు పాలన



విజయవాడ, డిసెంబర్ 30, :ఒకవైపు పార్టీలో ప్రక్షాళన.. మరోవైపు.. పాలనపై ఫోకస్.. ఇదీ.. ఇప్పుడు.. సీఎం జగన్ ఫాలో అవుతున్న రూల్.. అవును.. ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గర పడడంతో సీఎం జగన్ డ్యుయల్ రోల్ పోషిస్తున్నారు. ఎన్నికలకు రెడీ అవుతూనే.. పాలనలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే.. పార్టీ పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్న జగన్.. వచ్చే రెండు నెలల ప్రభుత్వ కార్యక్రమాలకూ షెడ్యూల్ ఫిక్స్ చేసేశారు.తెలంగాణలో అధికార బీఆర్ఎస్ ఓటమి తర్వాత ఏపీ రాజకీయాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. దానికి తగ్గట్లే.. సీఎం జగన్ వ్యూహాలకు వేగంగా పదును పెడుతున్నారు. తెలంగాణలో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చకపోవడం వల్లే బీఆర్ఎస్ ఓటమి పాలైందనే ప్రచారం జరిగింది. కొత్త అభ్యర్థులను నిలిపిన చోట బీఆర్ఎస్‌కు సానుకూల ఫలితాలు రావడమే అందుకు నిదర్శనం. ఈ క్రమంలోనే.. సీఎం జగన్ కూడా పార్టీ పరంగా భారీ ప్రక్షాళన మొదలుపెట్టారు. మరో మూడు నెలల్లోనే ఏపీలో ఎన్నికలు ఉండడంతో ఏమాత్రం ఆలోచించకుండా స్పీడ్ పెంచారు. వైసీపీ ప్రభుత్వం.. ఏ రాష్ట్రం చేయని విధంగా సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోంది. కానీ.. అధికార పార్టీపై వ్యతిరేకత ఉందన్న ప్రచారం విస్తృతంగా సాగుతోంది. దాంతో.. సీఎం జగన్ అలెర్ట్ అయ్యారువాస్తవానికి.. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉన్నట్టు పలు సర్వే సంస్థలు.. తమ నివేదికలను సీఎం జగన్‌కు సమర్పించాయి. సర్వే రిపోర్ట్‌ల ఆధారంగా.. చాలా చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలను కొనసాగిస్తే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని జగన్ గ్రహించారు. అందుకే.. చాలా చోట్ల ఎమ్మెల్యేలను మార్చడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఎవరూ ఊహించని విధంగా.. ఇప్పటికే.. 11 స్థానాల్లో అభ్యర్థులను మార్చేశారు. అప్పటినుంచి.. జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారు. అభ్యర్థుల విషయంలో ఓ అంచనాకు వచ్చిన సీఎం జగన్.. ఇవాళ, రేపట్లో ఏకంగా.. 50 నుంచి 60 స్థానాల్లో కొత్త ఇన్‌చార్జులను ప్రకటించనున్నట్లు రెండు రోజుల క్రితమే సంకేతాలు ఇచ్చారు. అనుమానం ఉన్న ప్రాంతాల్లో తగ్గేదేలే అన్నట్లు ప్రత్యామ్నాయంగా అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నారు. అదే సమయంలో.. పలు సర్వేల్లో వ్యతిరేకత ఎక్కువగా ఉన్న ఎమ్మెల్యేలను పిలిపించుకుని జగన్ మాట్లాడుతున్నారు. ఇక.. సరిదిద్దులకోలేని పరిస్థితుల్లోనున్న ఎమ్మెల్యేలకు టికెట్ ఇవ్వలేనని జగన్ తేల్చి చెబుతున్నారు. టికెట్ ఇవ్వలేకపోతుండడంతో ప్రత్యామ్నాయంగా నామినేటెడ్ పదవులు ఇస్తానని సర్ది చెప్తున్నట్లు వైసీపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇదిలావుంటే? ఒకవైపు.. పార్టీలో సమూల ప్రక్షాళన చేస్తూనే.. మరోవైపు.. పాలనపైనా ఫుల్ ఫోకస్ పెట్టారు సీఎం జగన్. సరిగ్గా.. రెండు, మూడు నెలల్లో ఏపీలో ఎన్నికలు జరుగనుండడంతో ప్రాలనపైనా దృష్టి సారించారు. ఇప్పటికే.. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన వైసీపీ ప్రభుత్వం.. జనవరిలో ప్రధానమైన నాలుగు కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. తాజాగా.. తాడేపల్లి నుంచి జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వైయస్సార్ పెన్షన్ కానుక, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవంతోపాటు పలు కార్యక్రమాలపై కలెక్టర్లతో చర్చించారు సీఎం జగన్. ఆయా కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. వైయస్ఆర్ పింఛను కానుక జనవరి 1 నుండి 8 వరకు, ఆసరా జనవరి 23 నుండి 31వరకు, చేయూత ఫిబ్రవరి 5 నుండి 14 వరకు, జనవరి 19న అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ఉంటుందన్నారు. 8 రోజులకు ఒక షెడ్యూల్ తయారు చేసుకోవాలని చెప్పారు. షెడ్యూలుపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు సీఎం జగన్. మొత్తంగా.. ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గర పడడంతో సీఎం జగన్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ ప్రక్షాళనతోపాటు.. పాలనపైనా ఫోకస్ పెట్టి డ్యుయల్ రోల్ పోషిస్తున్నారు.

# బీజేపీకి ఆరు... పన్నెండు

విజయవాడ, డిసెంబర్ 30, : ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీలోనూ రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. టీడీపీ-జనసేన- బీజేపీ మధ్య మళ్లీ పొత్తులకు లైన్ క్లియర్ అవుతోంది. బీజేపీ కూడా తమతో కలిసి వచ్చేలా ప్రయత్నిస్తామన్న పవన్ కల్యాణ్ దాదాపు ఒప్పించారు. ఇప్పటికే మూడు పార్టీల మధ్య పొత్తులపై సూత్రప్రాయ అంగీకరం కుదిరింది. త్వరలోనే ఢిల్లీ వెళ్లి తుదిదశ చర్చలు జరపనున్నారు జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్. టీడీపీ-జనసేన ఎక్కడ పోటీచేయాలో తమకు స్పష్టత ఉందని.. సంక్రాంతి తర్వాత ప్రకటన చేస్తామని ఇప్పటికే టీడీపీ నేతలు చెబుతున్నారు. బీజేపీతో సీట్లు సర్దుబాటు తర్వాతే అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. అన్ని పార్టీలు వ్యూహాలు రూపొందించుకుంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల ఎంపికపై సీఎం జగన్ దృష్టి పెట్టారు. పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చనున్నట్లు సంకేతాలు పంపారు. మరోవైపు జగన్ ను గద్దె దించాలని చంద్రబాబు పవన్ తో చేతులు కలిపారు. తమ వెంట బిజెపి వస్తుందని నమ్మకంతో ఉన్నారు. కానీ బిజెపి నుండి ఆశించిన స్థాయిలో స్పందన లేదు. అయితే బిజెపిని ఒప్పించే పనిలో పవన్ పడినట్లు తెలుస్తోంది. జనవరి మొదటి వారంలో ఢిల్లీ వెళ్లి పవన్ బిజెపి అగ్రనేతలతో చర్చలు జరుపుతారని సమాచారం.పొత్తుకు బిజెపి రాష్ట్ర నాయకులు సుముఖంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే వారు హై కమాండ్ పెద్దలపై ఒత్తిడి పెంచినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో కూటమితో ముందుకు వెళితే సీట్లు, ఓట్లు పెంచుకోవచ్చని.. జాతీయ రాజకీయాల్లో మార్పుల దృష్ట్యా పొత్తు కీలకమని ఒప్పించినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి ఒక ప్రతిపాదన వచ్చిందని.. కానీ సీట్ల విషయంలో ప్రతిష్టంభన నెలకొందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. పొత్తుకు బిజెపి హై కమాండ్ నుంచి సానుకూలత వచ్చిందని.. సంక్రాంతి లోగా సీట్ల సర్దుబాటు విషయమై తేల్చేయాలని బిజెపి పెద్దలు ఒక కృత నిశ్చయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కానీ తెలుగుదేశం పార్టీయే ఈ విషయంలో నాన్చుడు ధోరణి తో ఉందని తెలుస్తుండడం విశేషంఇప్పటికే పొత్తులో భాగంగా జనసేనకు 27 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్ సభ సీట్లు ఇచ్చేందుకు టిడిపి మొగ్గు చూపినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిని జనసేన నాయకులు ఖండిస్తున్నారు. 40 నుంచి 50 అసెంబ్లీ సీట్లు జనసేన డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. అయితే తాజాగా బిజెపి ఆరు లోక్ సభ సీట్లు, 12 అసెంబ్లీ సీట్లు కావాలని అడుగుతున్నట్లు టాక్ నడుస్తోంది. అయితే ఇప్పటికే జనసేనకు అసెంబ్లీ స్థానాలు పెద్ద ఎత్తున సర్దుబాటు చేయాల్సి ఉండడంతో.. బిజెపి పరంగా అసెంబ్లీ సీట్లు తగ్గించుకోవాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. అవసరమైతే లోక్ సభ స్థానాలు విషయంలో బెట్టు వీడుతామని.. కానీ అసెంబ్లీ స్థానాలు విషయంలో టిడిపికి విడిచి పెట్టాలని చంద్రబాబు కోరినట్లు సమాచారం. అయితే ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతి నాటికి పొత్తులపై ఫుల్ క్లారిటీ తేవాలని పవన్ భావిస్తున్నారు. అందుకే జనవరి మొదటి వారంలో ఢిల్లీ వెళున్నారు. అగ్రనేతలతో కీలక చర్చలు జరపనున్నారు.



# భావోద్వేగభరితంగా బుజ్జికొండవే..


సారా, శ్రద్ధా శ్రీనాథ్, వెంకటేష్


వెంకటేష్ నటిస్తున్న తన 75వ చిత్రం 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో ఊహించని థ్రిల్స్‌తోపాటు ఇంటెన్స్ యాక్షన్, మంచి భావోద్వేగాలను కూడా ఉన్నాయి. తండ్రీకూతుళ్ల బంధం సినిమాకు మెయిన్ ఎసెట్.
ఇటీవల విడుదలైన రెండవ సింగిల్ హీరో కుటుంబంలోని ఆనందాన్ని చూపించింది. తాజాగా విడుదలైన మూడో సింగిల్ 'బుజ్జి కొండవే' తండ్రీకూతుళ్ల అనుబంధానికి సంబంధించిన మరో షేడ్ ప్రజెంట్ చేస్తోంది. ఈ సిస్చ్యువేషన్‌కి తగినట్లు సంతోష్ నారాయణన్ అద్భుతమైన ట్యూన్‌ని అందించారు. రామజోగయ్య శాస్త్రి తన అద్భుతమైన లిరిక్స్ సన్నివేశాన్ని మనసుని హత్తుకునేలా చెప్పారు. ఎస్పీ చరణ్ తన మ్యాజికల్ వాయిస్‌తో భావోద్వేగాలకు మరింత లోతును జోడించారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్.మణికందన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 13 ఈ సినిమా అన్ని దక్షిణ భారతీయ భాషలతోపాటు హిందీలోనూ విడుదల కానుంది.
నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రానికి సహ నిర్మాత: కిషోర్ తాళ్లూరు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం.

## కొత్త ఎలిమెంట్‌తో ప్లాంట్ మ్యాన్


చంద్రశేఖర్, సోనాలి పాణిగ్రాహి


ఇటీవలి కాలంలో కుటుంబ కథా చిత్రాలు, కామెడీ ఎంటర్‌టైనర్స్ కరువై పోయాయి. ఆ లోటును భర్తీ చేస్తూ 'ప్లాంట్ మ్యాన్' అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేసేందుకు వస్తోంది.
'కాలింగ్ బెల్, రాక్షసి' వంటి హర్రర్ మూవీస్‌తో ఆడియన్స్‌ని థ్రిల్ చేసిన డైరెక్టర్ పన్నా రాయల్ ఇప్పుడు నిర్మాతగా డి.ఎం.యూనివర్సల్ స్టూడియోస్ అనే చిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి కొత్త దర్శకులకు అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతో కె.సంతోష్‌బాబును దర్శకుడిగా పరిచయం చేస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాకి పన్నా రాయల్ దర్శకత్వ పర్యవేక్షణ చేశారు.
తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికెట్ పొందింది. జనవరి 5న ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత పన్నా రాయల్ మాట్లాడుతూ, సినిమా చాలా బాగా వచ్చింది. కుటుంబ సమేతంగా చూసి ఎంజాయ్ చేసే విధంగా సినిమా ఉంటుంది. ఇప్పటివరకు ఏ సినిమాలో కనిపించని ఓ కొత్త ఎలిమెంట్ ఈ సినిమాలో ఉంది. అది సినిమా చూస్తేనే తెలుస్తుంది. జనవరి 5న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా విజయం సాధించి, అందరికీ మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను' అని తెలిపారు.
చంద్రశేఖర్, సోనాలి పాణిగ్రాహి, అశోక్ వర్ధన్, యాదం రాజు, అప్పారావు, బేబీ ప్రేక్షిత, అక్కం బాలరాజు, చలపతిరావు, తడివేలు, బాలరాజ్, లక్ష్మీకిరణ్, శేఖర్, వీరభద్రం, శ్రీకుమారి, మురళీకృష్ణ, వాణిశ్రీ, బిందు, సరస్వతి, జగపతి నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: పి.ఎస్.మణికర్ణన్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్: వినోద్ యాజమాన్య, సంగీతం: ఆనంద బాలాజీ, ఎడిటింగ్: ఎస్.కె.చలం, మాటలు: సాయికృష్ణ వెలిశెట్టి, పన్నారాయల్, పాటలు: ఈశ్వర్ హేమకాంత్, సింగర్స్: కుమార వాగ్దేవి, రోహిత్ శ్రీనివాసన్.

# సందేశమూ ఉన్న సినిమా


ఆకాష్

సింగర్ సునీత తనయుడు ఆకాష్ 'సర్కారు నౌకరి' సినిమాతో హీరోగా పరిచయవుతున్నారు. భావన హీరోయిన్. ఈ చిత్రాన్ని ఆర్కే టెలీ షో బ్యానర్ పై దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మించారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా న్యూ ఇయర్ సందర్భంగా జనవరి 1న థియేటర్స్‌లో విడుదలవుతోంది. ఈ సందర్భంగా హీరో ఆకాష్ శుక్రవారం మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాల సమాహారం..
'నాకు యాక్టింగ్ అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. చిరంజీవి సినిమాలు ఎక్కువగా చూస్తుండేవాడిని. అలాగే డ్యాన్స్ క్లాసులకు వెళ్లాను. ఉత్తేజ్ మయూఖ ఇన్ స్టిట్యూట్‌లో రెండున్నర నెలలు యాక్టింగ్ కోర్సు చేశాను. నాకు, అమ్మకు కలిపి దర్శకుడు శేఖర్ ఈ కథ చెప్పారు. కథ వినగానే నాకు బాగా నచ్చింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు కండోమ్స్ వాడకం, ఎయిడ్స్ మీద అవగాహన కల్పించే క్రమంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఎలాంటి సంఘర్షణ ఎదుర్కొన్నాడు?, తన లక్ష్యాన్ని ఎలా చేరుకున్నాడు?, ఇందుకు అతనిలో ఉన్న మరో బలమైన కారణం ఏంటి అనేది ఈ సినిమా కథాంశం. ఈ కథలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్, మెసేజ్ అన్నీ ఉన్నాయి. అలాగే నా క్యారెక్టర్‌లో ఉద్యోగ ధర్మం, ప్రజల్ని చైతన్య చేయాలనే లక్ష్యం ఉంటాయి. అదే టైమ్‌లో నా ఉద్యోగం పట్ల నా మిత్రులు, నా భార్య ఎలా రియాక్ట్ అయ్యారు అనేది ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. మన సొసైటీలో ఒక టైమ్‌లో జరిగిన రియల్ ఇన్సిడెంట్స్‌కి ఫిక్షన్ కలిపి ఈ సినిమా చేశాం. ఇందులో నా క్యారెక్టర్‌లో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. దర్శకేంద్రుడి చేతుల మీదుగా నేను హీరోగా లాంచ్ అవడాన్ని నా లైఫ్ లో మర్చిపోలేను. టీజర్ లాంచ్‌లో అమ్మ కన్నీళ్లు పెట్టుకుంది. నేను రాఘవేంద్రరావు, తనికెళ్ల భరణి లాంటి పెద్ద వాళ్లతో కలిసి పనిచేస్తున్నాను అనే ఫీలింగ్ అమ్మకు, నాకు ఎంతో గర్వంగా అనిపించింది. నటుడిగా నిరూపించుకోవాలని ఉంది. ఇకపై కమర్షియల్ సినిమాల్లోనూ నటించాలని ఉంది'.

## 14 డేస్ లవ్ రిలీజ్‌కి రెడీ


మనోజ్ పుట్టూర్, చాందిని భాగవని

హరిబాబు దాసరి నిర్మాతగా, అఖిల్ అండ్ నిఖిల్ సమర్పణలో సుప్రియ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగరాజు బోడెం దర్శకత్వంలో రూపొందిన యూత్ ఫుల్, కుటుంబ కథా చిత్రం '14 డేస్ లవ్'. మనోజ్ పుట్టూర్, చాందిని భాగవని హీరో, హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో రాజా రవీంద్ర, సనా సునూర్, అంజలి ఐడ్రీమ్, రాజా శ్రీధర్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. కుటుంబ విలువల్ని కాపాడే ప్రయత్నంలో ఓ ఇంటి వారసులు ఎదుర్కొన్న సమస్యలు ఏంటి?, వారి మధ్య చిగురించిన ప్రేమకు ఎలాంటి ముగింపు దొరికింది అనే కోణంలో దర్శకుడు నాగరాజు బోడెం అత్యంత ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సంప్రదాయ విలువలున్న ఈ చిత్రం జనవరి 5న విడుదలకు సిద్దంగా ఉంది అని చిత్ర బృందం తెలిపింది.

# ఫ్యాన్స్‌కి సంక్రాంతి గిఫ్ట్


ప్రభాస్

రాబోయే సంక్రాంతి ప్రభాస్ ఫ్యాన్స్‌కు రెట్టింపు సంతోషాన్ని తీసుకు రాబోతోంది. ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబినేషన్‌లో రూపొందుతున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఫస్ట్ లుక్, టైటిల్‌ను సంక్రాంతి పండుగ సందర్భంగా రిలీజ్ చేయబోతున్నారు.
ఈ సినిమాలో ప్రభాస్ ఇప్పటిదాకా చూడని ఒక కొత్త లుక్‌లో, క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. ప్రభాస్‌తో చేస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ గురించి నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అప్డేట్‌ను షేర్ చేసింది.
డైనోసార్ డార్లింగ్‌గా ఎలా మారాడో తెలుసుకునేందుకు రెడీగా ఉండండి. సంక్రాంతి కానుకగా టైటిల్, ఫస్ట్‌లుక్‌ని రిలీజ్ చేస్తున్నాం అంటూ ఈ సంస్థ ట్వీట్ చేసింది. 'భలే భలే మగాడివోయ్, మహానుభావుడు, ప్రతి రోజు పండగే' వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చిన డైరెక్టర్ మారుతి ప్రభాస్‌ను సరికొత్తగా సిల్వర్ స్క్రీన్ పై ప్రెజెంట్ చేస్తాడనే నమ్మకం ప్రతి ఒక్కరిలోనూ ఉంది. పైగా ఇటీవల రిలీజైన 'సలార్' దేశ వ్యాప్తంగా సంచలన విజయం సాధించింది. రికార్డ్ స్థాయి కలెక్షన్లతో దూసుకెళ్తోంది.
ఈ నేపథ్యంలో రాబోతున్న ఈ సినిమాపై అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఈ సినిమా ఉంటుందనే దీమాని చిత్ర బృందం వ్యక్తం చేస్తోంది.
ఈ సినిమాను టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూఛిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే రైట్


కౌశల్, లీషా ఎక్లైర్స్

మణి దీప్ ఎంటర్టైన్మెంట్ పతాకం పై కౌశల్ మంద, లీషా ఎక్లైర్స్ హీరో, హీరోయిన్లుగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'రైట్'. మలయాళంలో జీతూ జోసెఫ్ దర్శకత్వంలో విడుదలై విజయవంతమైన 'మెమోరీస్' చిత్రాన్ని తెలుగులో నిర్మాతలు లుకలాపు మధు, మహంకాళి దివాకర్ సంయుక్తంగా రీమేక్ చేశారు. నేడు (శుక్రవారం) ఈ సినిమా విడుదల కానుంది.
ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్, ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర బృందం నిర్వహించింది.
ముఖ్య అతిథిగా హాజరైన మంచు మనోజ్ మాట్లాడుతూ, 'ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా తప్పకుండా హిట్ కొడుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. 'రీమేక్ రైట్స్ తీసుకున్న తరువాత మొదటి సిట్టింగ్‌లోనే ఈ సినిమా నాతోనే చేస్తానని దర్శకులు శంకర్ చెప్పారు. కరోనా సమయంలో ఎన్నో ఒడిదుడుకులను దాటుకుని షూటింగ్ పూర్తి చేశాం. ప్రతీ ఒక్కరికీ ఈ సినిమా నచ్చుతుంది' అని కౌశల్ అన్నారు.
'ఈ కథకు కౌశల్ మాత్రమే సరిపోతారని ఎంచుకున్నాం. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా కథను మరింత ఆసక్తికరంగా తయారు చేసి, పూర్తి చేశామని నిర్మాతలు మహంకాళీ దివాకర్, మధు తెలిపారు. 'అన్ని వర్గాల ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే చిత్రమిది. కచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని దర్శకుడు శంకర్ అన్నారు.

## సింగిల్ క్యారెక్టర్.. సింగిల్ షాట్


హన్సిక

హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్స దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం '105 మినిట్స్'. రుద్రాంశ్ సెల్యులాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ పతాకాలపై బొమ్మ కె శివ నిర్మిస్తున్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సింగిల్ షాట్ సింగిల్ క్యారెక్టర్ మూవీగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్ర మోషన్ పోస్టర్ దర్శకుడు అజయ్ భూపతి రిలీజ్ చేశారు. ఈ మోషన్ పోస్టర్‌లో రక్తపు గాయాలతో కుర్చీలో కూర్చున్న హన్సిక ఒక ఇంటెన్సిఫైడ్ లుక్‌తో కనిపిస్తుంది. శ్యాం సి యస్ సంగీతాన్ని అందించారు. రిలీజ్ అయిన మోషన్ పోస్టర్ మూవీ పైన అంచనాలను పెంచేస్తోంది. హీరోయిన్ ఓరియంటెడ్ రోల్ అందులోనూ ఇలాంటి ఒక డిఫరెంట్ రోల్ చేయడం హన్సికకి ఇదే మొదటిసారి.
మాంక్, పనోరమ స్టూడియోస్ సంయుక్తంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్న ఈ సినిమా జనవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# గ్రామీణ నేపథ్యంలో పొట్టేల్



తొలి ఇండిపెండెంట్ చిత్రం 'బంధం' రేగడ్‌తో ప్రశంసలు అందుకున్న దర్శకుడు సాహిత్ మోత్ఖురి రెండో చిత్రం 'సవారీ'తో విజయం అందుకున్నారు. ఇప్పుడు మూడవ చిత్రంతో రాబోతున్నాడు. నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ సడిగే నిర్మించిన ఈ చిత్రంలో యువ చంద్ర కృష్ణ అనన్య నాగళ్ల ప్రధాన పాత్రధారులు. ఈ చిత్రానికి 'పొట్టేల్' అనే టైటిల్ పెట్టారు. ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ ద్వారా టైటిల్ ని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతంలో బోనాలు ఉత్సవాలు, వేడుకల్లో మేకను బలి ఇవ్వడం, జోగిని రంగం ప్రదర్శించడం వంటి వేడుకలను ఎమోషన్ పోస్టర్ ఆసక్తి కలిగించింది. యువ చంద్ర కృష్ణ అనన్య నాగళ్ల భార్యభర్తలుగా ఉత్సవాల్లో క్రతువులు నిర్వహిస్తూ కుమార్తెతో కలిసి కనిపించడం క్యూరియాసిటీని పెంచింది.
అతిథిగా హాజరైన నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. ఒక మంచి కథని చూపించడానికి టీమ్ యూనిట్ అంతా చాలా కష్టపడి పని చేసింది. తప్పకుండా ఈ సినిమా అందరికీ నచ్చి పెద్ద విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను. అన్నారు.
అనన్య నాగళ్ల మాట్లాడుతూ ఫస్ట్ ఇంపాక్ట్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఇది నచ్చితే తదుపరి వచ్చే పాటలు, ట్రైలర్, సినిమాకి సంబంధించిన ప్రతిది నచ్చుతుంది. అన్నారు.
యువ చంద్ర కృష్ణ మాట్లాడుతూ.. ఈ చిత్రం షూటింగ్ జరుగుతున్నప్పుడే వందశాతం ఒక మంచి సినిమా చేస్తున్నామనే స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో కనిపించింది. అన్నారు దర్శకుడు సాయి సాహిత్ మోత్ఖురి మాట్లాడు తూ.. పొట్టేల్ కథ రాసినప్పుడు ఎంత హై ఫీలయ్యానో అదే హై ఈ రోజు వరకూ వుంది. నిర్మాతలు నిశాంక్, సురేష్ ఎంతగానో సపోర్ట్ చేశారు. ఈ సినిమా ఖచ్చితం మీ అందరికీ నచ్చుతుంది అన్నారు
నిర్మాత నిశాంక్ మాట్లాడుతూ త్వరలోనే విడుదల తేదీ ప్రకటిస్తాంమన్నారు. నిర్మాత సురేష్ మాట్లాడు తూ ఈ ఫస్ట్ ఇంపాక్ట్‌కి మించి సినిమా వందరెట్లు ఉండబోతుంది. అన్నారు.

# వాస్తవ ఘటనల ఆధారంగా సర్కారు నౌకరి



- హీరో ఆకాష్

గాయని సునీత కుమారుడు ఆకాష్ 'సర్కారు నౌకరి' సినిమాతో హీరోగా పరిచయవుతున్నారు. భావన హీరోయిన్. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మిస్తున్నారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా జనవరి ఒకటిన విడుదలవుతోంది. ఈ సందర్భంగా హీరో ఆకాష్ మీడియాతో ముచ్చటించారు.

- మా అమ్మ గాయని కాబట్టి వారి వారసులు కూడా అదేవృత్తిలో రాణించాలని లేదు. నాకు నటుడిని కావాలనే కోరిక బలంగా ఉండేది. ఢిల్లీలో చదువులు పూర్తయ్యాక నా డ్రీమ్ గురించి ఇంట్లో చెప్పాను. నేను హీరోగా సక్సెస్ అవుతానా లేదా అనేది కాదు కనీసం ప్రయత్నం చేస్తాను అని చెప్పాను.
- ఉత్తేజ్ గారి మయూఖ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌లో యాక్టింగ్ కోర్సు చేశాను. తరచుగా రచయితలను, దర్శకులను కలుస్తుండేవాడిని. ఈ క్రమంలో దర్శకుడు శేఖర్ కథ గురించి చెప్పి కలిశారు. నాకు, అమ్మకు కథ చెప్పారు. కథ వినగానే నాకు బాగా నచ్చింది.
- ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లో ఎయిడ్స్ మీద అవగాహన కోసం ప్రభుత్వ ఉద్యోగులు చేసిన ప్రయత్నాలను ఒక వ్యక్తి చేసినట్లు, వన్ మ్యాన్ షోలా చూపించే చిత్రమిది. గ్రామీణ ప్రాంత ప్రజలకు కండోమ్స్ వాడకం, ఎయిడ్స్ మీద అవగాహన కల్పించే క్రమంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఎలాంటి సంఘర్షణ ఎదుర్కొన్నాడు, తన లక్ష్యాన్ని ఎలా చేరుకున్నాడు, ఇందుకు అతనిలో ఉన్న మరో బలమైన కారణం ఏంటి అనేది సర్కారు నౌకరి సినిమా కథాంశం. వాస్తవ ఘటనల స్ఫూర్తితో దర్శకుడు కథను సిద్ధం చేసుకున్నారు.
- సర్కారు నౌకరి కథలో ఎమోషన్, ఎంటర్ టైన్‌మెంట్, మెసేజ్ అన్నీ ఉన్నాయి. ఇది కేవలం మెసేజ్ ఓరియెంటెడ్ మూవీ కాదు. నా క్యారెక్టర్ లో ఉద్యోగ ధర్మం, ప్రజల్ని చైతన్య చేయాలనే లక్ష్యం ఉంటాయి. మరోవైపు నా మిత్రులు, నా భార్య ఎలా రియాక్ట్ అయ్యారనేది ఆసక్తిగా ఉంటుంది.
- నటుడిగా నన్ను నేను ప్రూవ్ చేసుకోవాలంటే సర్కారు నౌకరి లాంటి కథనే డెబ్యూ మూవీకి కరెక్ట్ అనిపించింది.
- దర్శకేంద్రుడు చేతుల మీదుగా నేను హీరోగా లాంచ్ అవడాన్ని మర్చిపోలేను.
- టీజర్ లాంచ్ లో అమ్మ కన్నీళ్లు పెట్టుకుంది. నేను రాఘవేంద్రరావు గారు, తనికెళ్ల భరణి లాంటి పెద్ద వాళ్లతో కలిసి పనిచేస్తున్నాను అనే ఫీలింగ్ అమ్మకు, నాకు ఎంతో గర్వంగా అనిపించింది. నేను బాగా నటించగలను అని ప్రేక్షకులు గుర్తించాలి, నా సినిమా హిట్ కావాలి అని అమ్మ కోరుకుంటుంది.

# ఓటిటి స్ట్రీమింగ్ డేట్ లాక్ చేసుకున్న "హాయ్ నాన్న"

నాచురల్ స్టార్ నాని హీరోగా మరో టాలెంటెడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా దర్శకుడు శౌర్యువ్ తెరకెక్కించిన బ్యూటిఫుల్ ఎమోషనల్ డ్రామా "హాయ్ నాన్న". నాని కెరీర్ లో బెంచ్ మార్క్ చిత్రం 30వ ప్రాజెక్ట్ గా తెరకెక్కించగా ఇప్పుడు ఈ చిత్రంతో నాని తన కెరీర్ లో మరో హిట్ ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక ఈ ఏడాదిలో తన నుంచి రెండు సినిమాలు రిలీజ్ హిట్ అందుకున్నాడు. ఇక ఈ చిత్రం ఇపుడు ఫైనల్ గా ఓటిటి రిలీజ్ కి డేట్ ని ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమాని దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకోగా అందులో ఈ చిత్రం ఈ జనవరి 4 నుంచి స్ట్రీమింగ్ కి రానున్నట్టుగా నెట్ ఫ్లిక్స్ వారు ఇప్పుడు అధికారికంగా అనౌన్స్ చేశారు. అలాగే ఈ సినిమా పాన్ ఇండియా భాషల్లో రిలీజ్ చేస్తున్నట్టుగా తెలిపారు. మరి థియేటర్స్ లో కూడా బాగానే రాణించిన ఈ సినిమా ఓటిటి లో ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో చూడాలి.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no:
ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.